E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 124 (కాంప్లిమెంటరీ కాపీ) 4-3 - 2024 పేజీలు : 12

Digital Edition




## పాకిస్థాన్ కన్నా దారుణంగా భారత్.. మోదీపై రాహుల్ ఫైర్

భోపాల్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపైకాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. దేశంలో నిరుద్యోగితకు కారణం మోదీ ప్రభుత్వం అవలంభించిన విధానాలేనని దుయ్యబట్టారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల చిరు వ్యాపారులకు నష్టం కలిగిందని పేర్కొన్నారు. యువతకు సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని మండిపడ్డారు. నిరుద్యోగంలో పాకిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్ కన్నా భారతదేశం వెనకబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## మూడు నెలల్లోనే 25 వేల ఉద్యోగాలు ఇచ్చాం: ఉప ముఖ్యమంత్రి భట్టి

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామని, చెప్పి మూడు నెలల్లోనే 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మధిర నియోజకవర్గం భీమవరం గ్రామంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక ఇబ్బందులు అధిగమించి ఒకటవ తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందించిన ఘనత ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.



## ఎన్నికల హామీలను 90 రోజుల్లోనే అమలు చేశాం: మంత్రి కోమటిరెడ్డి

ఎన్నికల టైమ్ లో ప్రజలకు ఇచ్చిన హామీలను 90 రోజుల్లోనే అమలు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని, వారి మాటలు నమ్మొద్దని సూచించారు. నల్గొండ జిల్లా తిప్పర్తి, కనగల్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నేడు ఆయన శంకుస్థాపన చేశారు.




ఎంపీ అభ్యర్థులను ఖరారు చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్..

## ఆ రెండు స్థానాలపై అదే సస్పెన్స్!

హైదరాబాద్: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంపీ అభ్యర్థులపై ఒక నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్న పలువురి పేర్లను ఖరారు చేసినట్టుగా సమాచారం. కరీంనగర్ నుంచి బోయినపల్లి సంతోష్ కుమార్, పెద్దపల్లి నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్లను కేసీఆర్ ఖరారు చేశారు.

## జేపీకి రూ.2000 విరాళంగా ఇచ్చిన ప్రధాని మోదీ



విరాళాలకు పిలుపునిచ్చిన ప్రధాని మోదీ

వికసిత్ భారత్ కోసం తాను విరాళం ఇచ్చానని వెల్లడి

ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని విజ్ఞప్తి .



## ప్రజా రంజక పాలనను అందిస్తాం: మంత్రి సీతక్క

తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన పోయి ప్రజాపాలన వచ్చిందని ప్రజా రంజక పాలనను అందించే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదని ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్ లో నిర్వహించిన మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.




తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు..

## నకిలీ మందుల తయారీ రాకెట్ గుట్టురట్టు

హైదరాబాద్: తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆదివారం నాడు తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్, నల్గొండ రెండు జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు చేసి నకిలీ మందులపై కొరడా జులిపించారు.

## మూడు నెలల్లోనే 25 వేల ఉద్యోగాలు ఇచ్చాం: ఉప ముఖ్యమంత్రి భట్టి

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామని, చెప్పి మూడు నెలల్లోనే 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మధిర నియోజకవర్గం భీమవరం గ్రామంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక ఇబ్బందులు అధిగమించి ఒకటవ తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందించిన ఘనత ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.

మార్చి ఒకటో తేదీ నాడు 3,65,262 మంది రెగ్యులర్ ఉద్యోగులకు, 2 లక్షల 85 వేల మంది పెన్షన్ దారులకు వేతనాలను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. 2019 ఆగస్టు ఒకటో తేదీ నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే వరకు ఒకటవ తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వచ్చిన చరిత్ర లేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉంటుందన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేసి ఒకటో తేదీ నాడు ఉద్యోగులకు జీతాలు ఇచ్చిన ఈ ప్రభుత్వ ఉద్దేశాన్ని అర్థం చేసుకొని ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను, ఆరు గ్యారెంటీ ల హామీల అమలులో అలసత్వం లేకుండా ఉద్యోగులు పారదర్శకంగా బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతీ యువకుల ఉద్యోగ నియామకాల కోసం టిఎస్పిఎస్సి నీ ప్రక్షాళన చేశామని తెలిపారు.

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామని చెప్పి మూడు నెలల్లోనే 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసామని స్పష్టం చేశారు. గ్రూప్-1, డీఎస్సీ తదితర ఉద్యోగాల కోసం ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నోటిఫికేషన్ వెయ్యడం జరిగిందన్నారు. ప్రభుత్వం నియామకం చేయనున్న ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి పేద, మధ్య తరగతి నిరుద్యోగ యువతీ యువకులు హైదరాబాద్ వచ్చి లక్షల రూపాయలు వెచ్చించే ఆర్థిక స్థోమత లేనందున వారికి వెసులుబాటు కల్పించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాలెడ్జి కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని క్లారిటీ ఇచ్చారు. 119 నియోజకవర్గాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాలెడ్జి కేంద్రాలకు పక్కా భవనాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగింది. కొద్ది రోజుల్లోనే శంకుస్థాపన చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న జ్యోతిరావు పూలే ప్రజాభవన్లో అద్భుతమైన స్టూడియో నిర్మించి నిష్ణాతులైన లెక్చరర్లలతో నిరుద్యోగ యువతీ యువకులకు ఆన్ లైన్ ద్వారా కోచింగ్ ఇప్పించనున్నామని తెలిపారు. కోచింగ్ కు సంబంధించి టైం టేబుల్ ముందుగానే ప్రకటించి ఆ టైం టేబుల్ అనుగుణంగా తరగతులు నిర్వహిస్తామన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ఈ కోచింగ్ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులు, ప్రభుత్వ ఆకాంక్షల మేరకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నమని తెలిపారు.

## ఎంపీ అభ్యర్థులను ఖరారు చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ఆ రెండు స్థానాలపై అదే సస్పెన్స్!

హైదరాబాద్: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంపీ అభ్యర్థులపై ఒక నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్న పలువురి పేర్లను ఖరారు చేసినట్టుగా సమాచారం. కరీంనగర్ నుంచి బోయినపల్లి సంతోష్ కుమార్, పెద్దపల్లి నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్లను కేసీఆర్ ఖరారు చేశారు. కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ పార్టీ నేతలతో నేడు (ఆదివారం) జరిగిన సమావేశంలో ఈ నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. ఇక ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో యువతకు పెద్ద పీట వేయాలనే యోచనలో ఉన్న గులాబీ పార్టీ బాస్.. సికింద్రాబాద్ నుంచి తలసాని సాయి కిరణ్ యాదవ్, వరంగల్ నుంచి కడియం కావ్య, నల్గొండ నుంచి గుత్తా అమిత్ రెడ్డి, జహీరాబాద్ నుంచి పోచారం భాస్కర్ రెడ్డి పేర్లను దాదాపు ఖరారు చేసినట్టు తెలుస్తోంది. ఇక మల్కాజిగిరి లేదా చేవెళ్ల లోక్‌సభ స్థానం నుంచి కాసాని వీరేశంను బరిలోకి దింపాలని గులాబీ పార్టీ యోచిస్తోంది.

### మల్కాజ్‌గిరి, చేవెళ్లపై టికెట్లపై ఎడతెగని ఉత్కంఠ!

మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానం నుంచి బీఆర్ఎస్ నుంచి ఎవరు పోటీ చేయనున్నారనే సస్పెన్స్ ఇంకా కొనసాగుతూనే ఉంది. మరో నియోజకవర్గం చేవెళ్ల విషయంలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి పోటీకి నిరాకరిస్తున్నారు. ఇప్పటికే అధిష్ఠానం ఆయన పేరుని ఖరారు చేసినప్పటికీ ఆయన సుముఖంగా లేరు. అయితే మరోసారి పోటీ చేయాలని బీఆర్ఎస్ పెద్దలు రంజిత్ రెడ్డిని బుజ్జగిస్తున్నట్టుగా తెలుస్తోంది. అయినప్పటికీ ఆయన ఆయన నిర్ణయం మార్చుకోలేదని, పోటీ చేయనని తేల్చిచెప్పినట్టుగా తెలుస్తోంది. దీంతో చేవెళ్ల టికెట్‌పై బీఆర్ఎస్ పార్టీలో అనిశ్చితి కొనసాగుతోంది. కాగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నేడు (ఆదివారం) పలువురు ఎమ్మెల్యేలతో తెలంగాణ భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చేవెళ్ల టికెట్‌పై చర్చ జరిగిందని తెలుస్తోంది. ఇక్కడి నుంచి ప్రత్యామ్నాయంగా కాసాని వీరేశం పేరుని పరిశీలించినట్టు సమాచారం.

## తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు.. నకిలీ మందుల తయారీ రాకెట్ గుట్టురట్టు

హైదరాబాద్: తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆదివారం నాడు తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్, నల్గొండ రెండు జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేసి నకిలీ మందులపై కొరడా జులిపించారు. తప్పుడు ప్రకటనలు ఇస్తున్న షాపులపై అధికారులు దృష్టి సారించారు. హైదరాబాద్‌లోని శాలిబండలో నకిలీ లేబుల్స్‌తో ఆయిల్ నిల్వలను తయారు చేస్తున్న ఓ ఇంట్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం, ఊబకాయం జబ్బులు మాయమవుతాయంటూ తప్పుడు ప్రకటనలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. అయో ఆర్గానిక్ ఆల్మండ్ ఆయిల్, ఆయో ఆర్గానిక్ వాల్‌నట్ ఆయిల్, అయో ఆర్గానిక్ కలోంజి ఆయిల్స్ పేరిట నకిలీ లేబుల్స్ సృష్టించి మార్కెట్‌లోకి తీసుకొస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అధికారులు తెలిపారు.

పక్కా సమాచారంతో నకిలీ ఆయిల్స్ తయారు చేసే కేంద్రాలపై రైడ్స్ చేశామని చెప్పారు. నిర్వాహకుల దగ్గరి నుంచి పెద్దమొత్తంలో ఆయిల్ నిల్వలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీటి విలువ రూ. 21 వేలు ఉంటుందన్నారు. అలాగే నల్గొండలో ఇర్కిగూడెం గ్రామం దామెరచర్ల మండలంలో తనిఖీలు చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఆర్ఎంపీ దాసరి మల్లయ్య మెడికల్ షాపు నిర్వహిస్తున్నారని డ్రగ్ కంట్రోల్ అధికారులు తెలిపారు. షాపులో 41రకాల నకిలీ టాబెట్లను సీజ్ చేశారు. వీటి విలువ రూ. 45వేలు ఉంటుందని అధికారులు వివరించారు. పట్టుబడ్డ యాంటీ బయోటిక్స్, స్టెరాయిడ్స్, అనాల్జెసిక్స్, దగ్గు సిరప్‌లు, యాంటీ అల్సర్, యాంటీ డయాబెటిక్స్, యాంటీహైపెర్టెన్సివ్స్ మందులు ఉన్నాయని డ్రగ్ కంట్రోల్ అధికారులు పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం భేటీ.. గులాబీ పార్టీలో కలవరం

ఖమ్మం నుంచి బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే తెల్లం
కాంగ్రెస్‌లో చేరుతారని కొంతకాలంగా ప్రచారం
కుటుంబ సభ్యులతో కలిసి సీఎం ఇంటికి
ఆయన వెంటనే మంత్రి పొంగులేటి కూడా

లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణలోని ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. కీలక నేతల నుంచి కిందిస్థాయి నాయకుల వరకు అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. పలువురు ఎమ్మెల్యేలు కారు దిగి 'చేయి' అందుకోబోతున్నారని జోరుగా ప్రచారం జరుగుతున్న వేళ భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు, వీరి భేటీ గులాబీ పార్టీలో కలవరం రేపింది.

కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లిన ఆయన రేవంత్‌తో భేటీ అయ్యారు. ఆయన వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా ఉన్నారు. తెల్లం వెంకట్రావు కాంగ్రెస్‌లో చేరబోతున్నారని కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఆయన సీఎంను కలవడం చూస్తుంటే అది నిజమేనని అనిపిస్తోంది. కాగా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 స్థానాల్లో తొమ్మిదింటిని కాంగ్రెస్ సొంతం చేసుకుంది. ఇప్పుడు తెల్లం కాంగ్రెస్‌లో చేరితే ఖమ్మంలో బీఆర్ఎస్ ప్రాతినిధ్యం కనుమరుగైనట్టే.



## పాకిస్థాన్ కన్నా దారుణంగా భారత్.. మోదీపై రాహుల్ ఫైర్

భోపాల్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై (%ూవీ వీశీఎఱ%) కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ (%=ూష్ట్రబశ్రీ +ఖఅఎష్ట్రఱ%) తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. దేశంలో నిరుద్యోగితకు కారణం మోదీ ప్రభుత్వం అవలంభించిన విధానాలేనని దుయ్యబట్టారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల చిరు వ్యాపారులకు నష్టం కలిగిందని పేర్కొన్నారు. యువతకు సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని మండిపడ్డారు. నిరుద్యోగంలో పాకిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్ కన్నా భారతదేశం వెనకబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్‌లో జరుగుతోన్న భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా దేశంలో నిరుద్యోగిత ఉందని రాహుల్ గాంధీ విమర్శించారు. పాకిస్థాన్ కన్నా భారతదేశంలో నిరుద్యోగం రెట్టింపుగా ఉందన్నారు. బంగ్లాదేశ్, భూటాన్ కన్నా దేశంలో ఎక్కువ మంది నిరుద్యోగులు ఉన్నారని రాహుల్ గాంధీ వివరించారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ తీసుకురావడంతో చిరు వ్యాపారులు కనుమరుగు అయ్యారని మండిపడ్డారు.



## రామేశ్వరం కేఫ్‌లో పేలుడు ఘటన.. తల్లి నుంచి ఫోన్ రావడంతో బతికిపోయిన టెకీ!

ఏడాది కాలంగా బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న కుమార్ అలంకృత్
ఇడ్లీ తిని దోశ కోసం ఎదురుచూస్తుండగా తల్లి నుంచి ఫోన్
మాట్లాడేందుకు బయటకు రాగానే పేలుడు

%బెంగళూరులోని రామేశ్వరం కేఫ్‌లో జరిగిన బాంబు పేలుడు ఘటన దేశాన్ని ఒక్కసారిగా షాక్‌కు గురిచేసింది. ఈ ఘటన తర్వాత అప్రమత్తమైన పోలీసులు ముందుజాగ్రత్త చర్యగా పలు నగరాల్లో తనిఖీలు చేపట్టారు. తాజా ఘటనకు 2022లో మంగళూరులో జరిగిన కుక్కర్ పేలుడుకు సంబంధం ఉందనే ఊహాగానాలు కూడా మొదలయ్యాయి.

బెంగళూరు వైట్‌ఫీల్డ్ ప్రాంతంలోని ఈ కేఫ్ ఐటీ ఉద్యోగులకు అడ్డా. నిత్యం ఎంతోమంది ఐటీ ప్రొఫెషనల్స్ లంచ్ అవర్‌లో కేఫ్‌కు వచ్చి గడుపుతుంటారు. ఎప్పటిలానే పేలుడు జరిగిన రోజు కూడా ఉద్యోగులు వచ్చి టిఫిన్ చేసి, కాఫీ తాగి వెళ్లారు. ఒక టెకీ మాత్రం కొన్ని క్షణాల వ్యవధిలో పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు.

శుక్రవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో పేలుడు సంభవించింది. బీహార్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కుమార్ అలంకృత్ (24) పేలుడుకు కొన్ని క్షణాల ముందు కేఫ్ నుంచి బయటకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నాడు. కుమార్ కేఫ్‌లో టిఫిన్ తింటుండగా తల్లి నుంచి



ఫోన్ కాల్ వచ్చింది. దీంతో ఫోన్ మాట్లాడేందుకు బయటకు వచ్చాడు. ఆ వెంటనే బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 9 మంది గాయపడ్డారు.

తాను ఇడ్లీ తినడం పూర్తి చేసి దోశ అర్డర్ చేశానని, అదే సమయంలో తన తల్లి ఫోన్ చేయడంతో బయటకు వచ్చి మాట్లాడుతుండగా పేలుడు సంభవించిందని కుమార్ గుర్తు చేసుకున్నాడు. ఫోన్ మాట్లాడేందుకు కేఫ్ నుంచి 10-15 మీటర్ల దూరం వచ్చి ప్రాణాలు దక్కించుకున్నానని తెలిపాడు. తాను ఏడాది కాలంగా బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నానని, రామేశ్వరం కేఫ్‌కు తరచూ వెళ్తుంటానని పేర్కొన్నాడు.

## ఎన్నికల హామీలను 90 రోజుల్లోనే అమలు చేశాం: మంత్రి కోమటిరెడ్డి

ఎన్నికల టైమ్ లో ప్రజలకు ఇచ్చిన హామీలను 90 రోజుల్లోనే అమలు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని, వారి మాటలు నమ్మొద్దని సూచించారు. నల్గొండ జిల్లా తిప్పర్తి, కనగల్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నేడు ఆయన శంకుస్థాపన చేశారు.

%ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి రూ. 7 లక్షల కోట్లు అప్పులు చేస్తే, ఆర్థికంగా ఇబ్బందులున్నా హామీలు నెరవేరుస్తున్నామని చెప్పారు. 40 వేల కోట్ల బకాయిలు ఉన్నా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్స్ ఇస్తున్నామని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 4 లక్షల 53 వేల మందికి గృహజ్యోతి కింద మార్చి 1 నుండి ఉచితంగా ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని అన్నారు. ఉచిత గ్యాస్, గృహజ్యోతి పథకాలతో పేదవారికి వేయి రూపాయలు మిగిల్చామని తెలిపారు. పేద ప్రజలు ఎదురు చూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఈ నెల 11న ప్రారంభిస్తున్నామని మంత్రి వెల్లడించారు. మామిళ్ళగూడెంలో 50 ఎకరాల్లో రెండు వేల ఇందిరమ్మ ఇళ్లు కట్టబోతున్నామని చెప్పారు. అధికారంలో ఉండగా కేసీఆర్ కుటుంబం ఏనాడూ పేద ప్రజల గురించి అలోచించలేదని విమర్శించారు. ఐదేళ్లు ప్రతిపక్షంగా ఉండి తమను చూసైనా నేర్చుకోవాలని హితవు పలికారు.

## ప్రజా రంజక పాలనను అందిస్తాం: మంత్రి సీతక్క

తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన పోయి ప్రజాపాలన వచ్చిందని ప్రజా రంజక పాలనను అందించే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదని ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దినసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్ లో నిర్వహించిన మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

ముందుగా నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగయ్య, వైస్ చైర్మన్ ఆడియో వసంత్ నాయక్ పాలకవర్గానికి జిల్లా మార్కెట్ శాఖ అధికారి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని రకాల హామీలను కచ్చితంగా అమలు చేస్తామని అందులో ఎలాంటి సందేహం లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేక నిందారోపణలు చేయడం సబబు కాదని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం ప్రవేశపెట్టడం జరిగిందని 18 కోట్ల 50 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణాన్ని చేశారని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు ప్రారంభించామని వినియోగదారులకు జీరో బిల్లు వస్తుందని అన్నారు. 500 రూపాయలకే సిలిండర్ ను అలాగే నియోజకవర్గానికి 3500 చొప్పున ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రతి ఇంటికి ఐదు లక్షల చొప్పున అందజేస్తామని అన్నారు.

అలాగే మిగిలిన గ్యారెంటీస్ పథకాలను త్వరలోనే పూర్తిస్థాయిలో అమలు చేస్తామని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పు చేసిందని దానికి ప్రతినెలా 70 వేల కోట్లు వడ్డీ తీరుస్తున్నామని తెలిపారు. ధరణి పోర్ట్ లో సమస్యలు ఉన్నాయని త్వరలో ప్రక్షాళన జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సంపద పెంచుతుందని పేదలకు పంచుతుందని అన్నారు.బోథ్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, కుప్టి,ప్రణహిత ఎత్తిపోతల పథకం, నూతన సోనాల మండల ఏర్పాటు గురించి క్యాబినెట్లో చర్చిస్తానని తెలిపారు. రాబోవు ఎంపీ ఎలక్షన్లలో క్షేత్రస్థాయిలో కార్యకర్తలు అందరూ కష్టపడి పని చేయాలని ఆదిలాబాద్ ఎంపీ సీటును కైవసం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ సత్తు మల్లేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అవినాష్ రెడ్డి, జెడ్పిటిసి నరసయ్య, మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగయ్య వైస్ చైర్మన్ ఆడే వసంత్ నాయక్,అధికార ప్రతినిధి పసుల చంటి అన్ని మండలాల ఎస్సీ బీసీ ఎస్టీ సెల్ నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## జేపీకి రూ.2000 విరాళంగా ఇచ్చిన ప్రధాని మోదీ

విరాళాలకు పిలుపునిచ్చిన ప్రధాని మోదీ
వికసిత్ భారత్ కోసం తాను విరాళం ఇచ్చానని వెల్లడి
ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని విజ్ఞప్తి

మరికొన్ని రోజుల్లో దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనుండగా, అధికార బీజేపీ విరాళాలకు పిలుపునిచ్చింది. ప్రధాని నరేంద్ర మోదీ సైతం తనవంతు పార్టీ కోసం విరాళం అందించారు. నమో యాప్ ద్వారా రూ.2000 విరాళంగా ఇచ్చిన ఆయన అందుకు సంబంధించిన రసీదును సోషల్ మీడియాలో పంచుకున్నారు.

వికసిత్ భారత్ నిర్మాణానికి మరింత వెన్నుదన్నుగా నిలిచేందుకు భారతీయ జనతా పార్టీకి సంతోషంగా విరాళం అందించాను అని వెల్లడించారు. దేశ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, నమో యాప్ ద్వారా విరాళాలు అందించాలని కోరుతున్నానని మోదీ ట్వీట్ చేశారు.

ఈ మేరకు నమో యాప్ ఫండింగ్ పేజ్ లింకును కూడా పంచుకున్నారు. కాగా, నమో యాప్ ద్వారా రూ.5 నుంచి గరిష్ఠంగా రూ.2 వేల వరకు విరాళంగా ఇవ్వవచ్చు.

## కరీంనగర్ నుంచి బీఆర్ఎస్ ఎన్నికల శంఖారావం.. 12న భారీ బహిరంగ సభ



భారతీయ రాష్ట్ర సమితి లోక్‌సభ ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 12న కరీంనగర్ లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ డిగ్రీ కళాశాల మైదానంలో బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు.

తెలంగాణ భవన్‌లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో బీఆర్ఎస్ అధినేత ఇవ్వాల (ఆదివారం) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో భాగంగా రోడ్‌షోలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఇందులో తానే స్వయంగా పాల్గొనన్నట్లు తెలిపారు.

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 12న కరీంనగర్ లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలోనూ పార్టీ సమావేశాలు నిర్వహించాలని నాయకులకు సూచించారు. బస్సు యాత్రలు చేద్దామని నేతలకు కేసీఆర్ పిలుపునిచ్చారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు...!



### – అంగన్వాడి టీచర్ ప్రేమల,

కంగ్టి, మార్చి 03, ప్రజా గొంతుక న్యూస్ :-

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ ప్రేమల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలియో వ్యాధి బారిన పడకుండా ఐదు సంవత్సరాలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలను వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ నిర్మల, సావిత్రి, వాలంటరీ బాల్రాజ్, తదితరులు ఉన్నారు.

## వివిఎస్ఆర్ నగర్ గ్రామశాఖ అధ్యక్షులుగా వంగ సురేందర్ రెడ్డి



వివిఎస్ఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి,మహిళ కమిటి,యూత్ కమిటి ఎన్నిక

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలంలోని,వివిఎస్ఆర్ నగర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఎన్నిక సమన్వయ కమిటి నాయకుల ఆధ్వ ర్యంలో వివిఎస్ఆర్ నగర్ కాంగ్రెస్పార్టీగ్రామశాఖ,మహిళ కమిటి యూత్ కాంగ్రెస్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.వివిఎస్ఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా వంగ సురేందర్ రెడ్డి, యుత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గొడుగు నవీన్,మహిళ కమిటి కాంగ్రెస్ పార్టీఅధ్యక్షురాలుగా వెంకట్రామ్ రేణుకచంద్రమౌళి ఏకగ్రీవంగా ఎన్నుకోగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలప్రధానకార్యదర్శిగాబొడ్డుయాదయ్యనుఎన్నుకున్నారు.అదేవిధంగా వివిఎస్ఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి ఉపాధ్యక్షులుగా సనాది రామచంద్రం,గొడుగు నర్సింహులు,ప్రధాన కార్యదర్శిగా పండుగా సుధాకర్,తమ్మడి బాలమల్లు, కార్యదర్శిగా వెంకట్రాం చంద్రమౌళి, కోశాధికారిగా గొడుగు చిన్న నర్సయ్య,సోషల్ మీడియా కన్వీనర్గా గొడుగు కమలకర్, కార్యవర్గ సభ్యులుగా బొడ్డ యదగిరి ,ఆలేటిరాములు,సలహాదారుగా బండి సంజీవరెడ్డి, మోతే రాజశేఖర్ ఎన్నుకున్నారు.వివిఎస్ఆర్ నగర్ యుత్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడిగా గొడుగు నవీన్,ఉపాధ్యక్షులుగా జంగ సాయికుమార్, పసుల కార్తీక్,చవన్ పరమేశ్వర్,ప్రధాన కార్యదర్శిగా గొడుగు సాయికుమార్, కార్యదర్శిగా వెంకట్రామ్ దీలిప్,గొడుగు కరుణాకర్,కోశాధికారిగా జంగ నరేష్,సోషల్ మీడియా కన్వీనర్గా పుట్ట సురేష్,కార్యవర్గ సభ్యులు పుట్ట మహేష్,రెడ్డెంవివేక్,పసునూరి మహేష్ ఎన్నుకున్నారు.కాంగ్రెస్ పార్టీ మహిళ కమిటి అధ్యక్షురాలుగా వెంకట్రామ్ రేణిక,ఉపాధ్యక్షురాలిగా ఆలేటి స్వప్న, తమ్మడి సువర్ణ,ప్రధానకార్యదర్శిగాబొడ్డుమల్లవ్వ,కోశాధికారిగా చవాన్ శారదా, కార్యవర్గం సభ్యులుగా వంగ బుచ్చవ్వ,గొడుగు అనిత,బండి చంద్రకళతదితరులను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ ఎన్నిక నాయకులు అల్వాల కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసపేట రవిందర్ రెడ్డి, జంగిటి విద్యనాథ్, బండకిందిహరిబాబు,నాయకులుగొడుగుకనకరావు,పుట్టినర్సింహులు ,జంగిలి స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒకరెంట్ జీరో బిల్లు అందచేసిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం /తిరుమలగిరి సాగర్

నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలంలోని నాయకునితండా, తిమ్మాయిపాలెంలో ప్రభుత్వం ఆరు గ్యారంటీ లో గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల ఉచిత విధ్యుత్ జీరో బిల్లులను నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి గిరిజన మహిళలకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామన్నారు. ఆరు గ్యారంటీ లలో నాలుగు గ్యారంటీలు అమలు పరిచమన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ,మాజీ మార్కెట్ చైర్మన్ శంకర్ నాయక్, జిల్లా నాయకులు గడ్డం సాగర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్ ఉపాధ్యక్షులు లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్,శౌరి నాయక్, హచ్చు నాయక్, నాగేందర్ నాయక్, కొండలు,భీలు నాయక్, బిక్కు నాయక్,శివాజీ నాయక్, బిచ్యాలు నాయక్, నిమ్మ నాయక్,సాంబయ్య, ముని,సైదారావు,శ్రీను నాయక్,హనుమ, బాల, వస్సి, రమేష్,రాజోలు,రంగసాయి,పాండు,జవహర్లి తదితరులు పాల్గొన్నారు.

## వివిఎస్ఆర్ నగర్ గ్రామశాఖ అధ్యక్షులుగా వంగ సురేందర్ రెడ్డి

వివిఎస్ఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి,మహిళ కమిటి,యూత్ కమిటి ఎన్నిక

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలంలోని,వివిఎస్ఆర్ నగర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఎన్నిక సమన్వయ కమిటి నాయకుల ఆధ్వ ర్యంలో వివిఎస్ఆర్ నగర్ కాంగ్రెస్పార్టీగ్రామశాఖ,మహిళ కమిటి యూత్ కాంగ్రెస్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.వివిఎస్ఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా వంగ సురేందర్ రెడ్డి, యుత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గొడుగు నవీన్,మహిళ కమిటి కాంగ్రెస్ పార్టీఅధ్యక్షురాలుగా వెంకట్రామ్ రేణుకచంద్రమౌళి ఏకగ్రీవంగా ఎన్నుకోగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలప్రధానకార్యదర్శిగాబొడ్డుయాదయ్యనుఎన్నుకున్నారు .అదేవిధంగా వివిఎస్ఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి ఉపాధ్యక్షులుగా సనాది రామచంద్రం,గొడుగు నర్సింహులు,ప్రధాన కార్యదర్శిగా పండుగా సుధాకర్,తమ్మడి బాలమల్లు, కార్యదర్శిగా వెంకట్రాం చంద్రమౌళి, కోశాధికారిగా గొడుగు చిన్న నర్సయ్య,సోషల్ మీడియా కన్వీనర్గా గొడుగు కమలకర్, కార్యవర్గ సభ్యులుగా బొడ్డ యదగిరి ,ఆలేటిరాములు,సలహాదారుగా బండి సంజీవరెడ్డి, మోతే రాజశేఖర్ ఎన్నుకున్నారు.వివిఎస్ఆర్ నగర్ యుత్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడిగా గొడుగు నవీన్,ఉపాధ్యక్షులుగా జంగ సాయికుమార్, పసుల కార్తీక్,చవన్ పరమేశ్వర్,ప్రధాన కార్యదర్శిగా గొడుగు సాయికుమార్, కార్యదర్శిగా వెంకట్రామ్ దీలిప్,గొడుగు కరుణాకర్,కోశాధికారిగా జంగ నరేష్,సోషల్ మీడియా కన్వీనర్గా పుట్ట సురేష్,కార్యవర్గ సభ్యులు పుట్ట మహేష్,రెడ్డెంవివేక్,పసునూరి మహేష్ ఎన్నుకున్నారు.కాంగ్రెస్ పార్టీ మహిళ కమిటి అధ్యక్షురాలుగా వెంకట్రామ్ రేణిక,ఉపాధ్యక్షురాలిగా ఆలేటి స్వప్న, తమ్మడి సువర్ణ,ప్రధానకార్యదర్శిగాబొడ్డుమల్లవ్వ,కోశాధికారిగా చవాన్ శారదా, కార్యవర్గం సభ్యులుగా వంగ బుచ్చవ్వ,గొడుగు అనిత,బండి చంద్రకళతదితరులను







నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ ఎన్నిక నాయకులు అల్వాల కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసపేట రవిందర్ రెడ్డి, జంగిటి విద్యనాథ్, బండకిందిహరిబాబు,నాయకులుగొడుగుకనకరావు,పుట్టినర్సింహులు ,జంగిలి స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం కోసం చిన్నారులకు పోలియో చుక్కలు తప్పక వేయించండి

కోరుట్ల నియోజక యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు చిన్నారుల జీవితానికి రెండు పోలియో చుక్కల్ని ప్రతి ఒక్క తల్లిదండ్రులు మర్చిపోకుండా వేయించాలని, పిల్లలకు భవిష్యత్తులో ఎలాంటి అంగవైకల్యం రాకుండా ఉండేందుకు చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే పోలియో చుక్కలు వేయించడం ద్వారా వాటిని నిర్మూలించడానికి అవకాశం ఉందని, పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రాల హరీష్, ఇంద్రాల అశోక్,డాక్టర్ ప్రతిష్ట ,ఏ.ఎన్.ఏం రాజేశ్వరి, ఆశ వర్కర్ శ్వేత,అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అధైర్యపడొద్దు అర్హులైన లబ్దిదారులకు ఇంటి స్థలం కేటాయించేలా కృషి చేస్తాం

- అసత్య ప్రచారాలతో పెదలను బయాందోళకు గురిచేయొద్దు
- పాత కొత్తగూడెం ఇంటి స్థలాలను సందర్శించిన సిపిఐ కౌన్సిలర్లు, నేతల బృందం

ప్రజా గొంతుక న్యూస్ /మార్చి3/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(కొత్తగూడెం )



చోటామోటా నాయకుల అసత్య ప్రచారంతో ఇంటి స్థలానికి అర్హత సాదించిన నిరుపేద లబ్ధిదారులు అధైర్యపడొద్దని, అర్హులైన ప్రతి పెద కుటుంబానికి ఇంటి స్థలం కేటాయించేలా కృషి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారని సిపిఐ కౌన్సిలర్లు, నాయకుల బృందం స్పష్టం చేసింది. ఆదివారం పట్టణ పేదలకు పాతకొత్తగూడెంలో కేటాయించిన ఇంటి స్థలాలను ప్రతినిచ్చి బృందం సందర్శించింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇంటి స్థలాలు కేటాయించకుండా ఎమ్మెల్యే అడ్డుపడుతున్నారని కొందరు అసత్య ప్రచారం చేస్తూ రాజకీయ లబ్దిపొందేందుకు కుట్ర చేస్తున్నారని ఇది అవాస్తమని అన్నారు. పట్టాన పేదలకు ఇంటి స్థలాలకు అనాదిగా పోరాడుతుంది, పోరాడేది కేవలం కమ్యూనిస్టు పార్టీనేనని, సిపిఐ పోరాట ఫలితంగానే పాతకొత్తగూడెంలో పేదలకు స్థలాలు సిద్ధం చేసి డ్రాపద్ధతిలో కేటాయించడం జరిగిందని, ఇందులో జరిగిన అవకతవకలపై నిజమైన లబ్ధిదారులకు స్థలం దక్కేలా కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తుందని అన్నారు. పేదల మనిషిగా పేరు సంపాదించుకున్న కూనంనేనిపై ఇలాంటి ఆరోపణలు చేయడం వారి విజ్ఞతకే వదిలివేస్తున్నామని పేర్కొన్నారు. బృందంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్ సిపిఐ జిల్లా, సమితి సభ్యులు టౌన్ జాయింట్ సెక్రెటరీ కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భుక్య శ్రీనివాస్, మునిగడప పద్మ, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిలారి ప్రసాద్, పుట్టి భాగ్యలక్ష్మి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూసఫ్ గూడా బెటాలియమ్ లో పల్స్ పోలియో కార్యక్రమం

.బెటాలియమ్ కమాండెంట్ పీ.మురళీకృష్ణ

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

హైదరాబాద్ లో మొదటి బెటాలియమ్ టి.స్.పీ.స్ యూసఫ్ గూడా నందు.బెటాలియమ్ అధికారి కమాండెంట్ పీ.మురళీకృష్ణ ఆధ్వర్యంలో (పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగినది) బెటాలియన్ లో ఉన్న సిబ్బంది పిల్లలు అందరూ తప్పనిసరిగా పోలియో డ్రాప్స్ వేయించుకోవాలని సిబ్బందికి తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ టీ.నరేందర్ సింగ్ మరియు అసిస్టెంట్.కమాండెంట్లు కె. పీ.సత్యనారాయణ,బి.జవహార్ లాల్,కె వి వి ప్రసాద్.కె.అప్పా రాయ్,సత్యనారాయణ మరియు ఆర్.ఐ లు.ఎస్.సురేష్ రాపెల్లి.శంకర్,జాఫర్ రవీందర్.మరియు ఆర్ ఎస్. ఐ లు మరియు ఈ కార్యక్రమంలో ఒకటో వ బెటాలియ సిబ్బంది పాల్గొనడం జరిగినది.



# నిండు జీవితానికి రెండు చుక్కలు

**– వినాయక నగర్ యు.పి.హెచ్.సి ఎఎన్ఎం మంగ**



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- మీ చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించడం మరచిపోవద్దని వినాయక నగర్ యు.పి.హెచ్.సి ఎఎన్ఎం మంగ అన్నారు. ఆదివారం సబ్ సెంటర్ ఏరియాలో 14 పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పోలియో చుక్కల కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కపూర్ పాల్గొని పలువు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వినాయక నగర్ యు.పి.హెచ్.సి ఎఎన్ఎం మంగ మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తు ఉన్న చిన్నారుల జీవితానికి తల్లిదండ్రులు తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని చిన్నారులు ఉన్న ప్రతి కుటుంబము సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మీతో పాటు మీ చుట్టూ పక్కల ఉన్న సమాచారం తెలియని తల్లిదండ్రులకు కూడా పోలియో చుక్కల సమాచారాన్ని అందించి వారి పిల్లలకు కూడా చుక్కలు వేసే విధంగా తోడ్పాటు అందించాలని సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరము భాగస్వాములము అవుదామని అన్నారు.

## గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమం



ప్రజా గొంతుక మార్చి 3 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి గడ్డం వెంకటేష్

ములకలపల్లి మండలం లో పలు ఏజెన్సీ గ్రామాలలో పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. మండల పరిధిలో గల ముకమమిడి పంచాయితీ లో ఆదివారం నుండి పంచాయితీ గ్రామాలు అయిన మొగరలగుప్ప,ముకమమడి,గుట్టగూడెం,సాయిరంపురం,ఏర్రప్ప గుంపు గ్రామాలలో పల్స్ పోలియో వ్యాక్సిన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాగంగా ఆదివారం పల్స్ పోలియో కేంద్రలవద్ద ఐదు సంవత్సరాల పిల్లలకు ఏఎన్ఎం మరియు ఆశలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కలిసి ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. పోలియో వ్యాక్సిన్ ఐదు సంవత్సరాల పిల్లలందరికీ తీసుకోవాలని. ఆదివారం రోజున రాని పిల్లలకు సోమ,మంగళ రెండు రోజులలో పల్స్ పోలియో టీముల ద్వారా ఇంటింటికి తిరిగి పోలియో వ్యాక్సిజన్ ఇవ్వడం జరుగుతుంది. ఈ మూడు రోజులలో వందా శాతం ఐదు సంవత్సరాల పిల్లలకు పోలియో వ్యాక్సిజన్ ఇవ్వాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుష్మా అలివేలు,అనిత కుమారి,ఆశ వర్కర్లు వరలక్ష్మి,రాములమ్మ,జ్యోతి,జయమ్మ,పద్మ,వనిత, లక్ష్మి మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి -యూత్ కాంగ్రెస్ నాయకులు



ప్రజాగొంతుక న్యూస్ రాయికల్

భూపతిపూర్ గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల శిబిరంలో కాంగ్రెస్ యువజన నాయకులు జక్కుల సాగర్, హరీష్ పాల్గొన్నారు.

ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కుల సాగర్ మాట్లాడుతూ...

పసి పిల్లల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కల్ని ప్రతి ఒక్కరూ మర్చిపోకుండా వేయించాలని, పిల్లలకు భవిష్యత్తులో ఎలాంటి అంగవైకల్యం రాకుండా ఉండేందుకు చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే పోలియో చుక్కలు వేయించడం ద్వారా వాటిని నిర్మూలించడానికి అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తమ పిల్లల ఆరోగ్య భవిష్యత్తు కోసం రెండు నిమిషాలు కేటాయించి రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో చుక్కల పట్ల ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని వాటి వల్ల ఎలాంటి ఇతర అనారోగ్యాలు రావని అందుకే ప్రతి ఒక్కరూ విధిగా తమ పిల్లలకి పోలియో చుక్కలు వేయించడమే కాకుండా తెలిసిన వారికి కూడా చెప్పి వేయించాలని సూచించారు. పుట్టినప్పటి నుండి 5సంవత్సరాల పిల్లలందరికి పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రజలు ముందుకు రావాలన్నారు. ఈకార్యక్రమంలోమండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రంమహేందర్ పంచాయతీ సెక్రటరీ హరికృష్ణ. %ూచీవీ%జల అనురాధ పాల్గొన్నారు

## శతమానం భవతి.. ఆయుష్మాన్ భవ "విశాల"..



**స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ విశాలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శంకర్ మరియు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితరులు**

ప్రజా గొంతుక:రంగా రెడ్డి జిల్లా బ్యూరో, ఆర్ ఆర్ గౌడ్

శతమానంభవతి.. ఆయుష్మాన్ భవ అంటూ రంగారెడ్డి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, కేశంపేట జడ్పీటిసి విశాల శ్రావణ్ రెడ్డిని కానుక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ ప్రతాప్ రెడ్డి మాజీ జడ్పీటిసి శ్యాంసుందర్ రెడ్డి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు ఆశీర్వదించారు. అనంతరం ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎఫ్.సి.ఎన్ ఫౌండేషన్ లో అనాధ వృద్ధులకు అన్న వితరణ చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి వృద్ధులకు స్వయంగా అన్నం వడ్డించారు..



## శ్రీ తిమ్మప్ప స్వామికి వెండి వితరణ



ప్రజా గొంతుక గద్వాల టౌన్.................

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి గద్వాలకు చెందిన ఎం.కె ప్రవీణ్ కుమార్, సహస్ర దంపతులు 100 గ్రాముల వెండిని అర్చకులు, వాల్మీకి పూజారుల ఆధ్వర్యంలో ఆదివారం స్వామివారి పాదాల చెంత ఉంచి పూజలు నిర్వహించి బహుకరించారు. దేవాలయం వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు ఆధ్వర్యంలో దేవతా విగ్రహాలకు వెండి తొడుగులు తయారు చేయించి అలంకరణకు వినియోగించనున్నారు. ఈ సందర్భంగా దాతలను స్వామివారి శేష వస్త్రంతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మధుసూదనాచారి, చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా విజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

....... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల విజయేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం గుర్రంపూడు మండల కేంద్రంలో జడ్పీటిసి గాలి రవి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .కార్యక్రమంలో గుర్రంపూడు సర్పంచ్ సయ్యద్ మియా జిల్లా నాయకులు బల్గూరి నగేష్ మండల నాయకులు గుండెబోయిన కిరణ్ కుమార్, ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య, పొనుగోటి నరసింహారావు ,ఆర్ఎస్ గౌడ్ ,బుషిపాక శ్రీను, రావుల శ్రీనివాస్ సయ్యద్ మియా షేక్ మౌలానా వడ్డే గోనిమల్లేష్ పగిడిమర్రి ప్రవీణ్ పవన్ ఎస్.కె అమీర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజాగుంతక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుమల మండలం
నల్లగొండ జిల్లామిర్యాలగూడ నియోజకవర్గం నందిపహడ్,బృందావన గార్డెన్స్ నందు అనుముల మండలం,కుప్పాసుపల్లి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి పేర్ల బాలు-శ్రీలేఖ వివాహ మహోత్సవమునకు హాజరై ఆశీర్వదించిన
బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి
పాండురంగారెడ్డి తో పాటు
తిరుమలగిరి సాగర్ మండలం
వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ యంపిపి తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, షేక్ ముస్తాఫ, గౌరు శ్రీనాథ్,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,గజ్జల శివానంద రెడ్డి,ఇస్రం లింగస్వామి,అనుముల కోటేష్, పాతనబోయిన కోటేష్, మల్లికార్జునచారి,రమేష్ చారి బీరెల్లి శ్రీధర్ రెడ్డి,కొడుమూరు నారాయణ రెడ్డి, గడ్డం సజ్జన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులతో ఎమ్మెల్యే డాక్టర్ సి.వంశీకృష్ణ





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఉచిత ప్రయాణం ఎలా ఉంది, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా పని చేస్తుంది, మీరంతా ఖుషీ గా ఉన్నారా? మీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టింది. అలాగే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని ఎమ్మెల్యే డాక్టర్ సి.వంశీకృష్ణ ఆర్టీసీ బస్సులో ప్రయాణించి మహిళా ప్రయాణికులతో ముచ్చటించారు. ఆదివారం ఆయన పట్టణంలో మార్నింగ్ వాక్ లో కార్యక్రమంలో ఉన్న ఎమ్మెల్యే ఆర్టీసీ బస్సును ఆకస్మికంగా ఆపి మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు అందుతున్న ఉచిత ప్రయాణం, ప్రయాణం వల్ల ఆదా అవుతున్న డబ్బులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లోపు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం,10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ, 500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఇదే నెలలో ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని కూడా ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ సి.వంశీకృష్ణ తెలిపారు.
బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే మరో వెయ్యి కొత్త బస్సులు వస్తున్నాయని ఎవరికి ఇబ్బందులు ఉండవని ఆయన హామీ ఇచ్చారు. ఆర్టీసీ కండక్టర్ తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. బాండ్స్ అమలు చేస్తున్నామని, త్వరలోనే పీఆర్సీ అమలుకు చర్చిస్తున్నామని, ఆర్టీసి లో ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.

## చిన్నారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన: తోట శ్రీహరి



అడ్డాకుల(ప్రజా గొంతుక)వికె

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు, మాజీ మంత్రి డా.జిల్లెల్ల చిన్నారెడ్డి కి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా నియామకం కావడం హర్షనీయమని అడ్డాకుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి పేర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితం లో మచ్చలేని నాయకుడిగా పేరుగాంచిన డా. చిన్నారెడ్డి క్యాబినెట్ హెూదాతో కూడిన సముచిత స్థానాన్ని కల్పించి గౌరవించారని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియామకం కావడం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు నిస్తుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్న చిన్నారెడ్డి కి రాష్ట్ర క్యాబినెట్లో స్థానం దక్కడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశార. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ చెన్నకేశవులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**16 వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి**
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పోలియో రహిత రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వపరంగా 0-5 సంవత్సరాల చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించింది. వార్డులోని అంగన్వాడీ సెంటర్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడంతో పోలియో వ్యాధి రాకుండా ఉంటుందన్నారు. ప్రతి చిన్నారికి తల్లిదండ్రులు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఆదివారం రోజున పోలియో చుక్కలు వేయించుకొని వారికోసం ఆరోగ్య సిబ్బంది వార్డులో పర్యటించి ఇంటింటికి వచ్చి వేసుకొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తారని అన్నారు. ఎవరైనా వేసుకొని వారు ఉంటే తనకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి ధనంజయ్, ఆర్ పి పావని, ఆశా వర్కర్ కంబ రాధిక, అంగన్వాడీ టీచర్ ప్రభ, అంగన్వాడి ఆయా తిప్పిరి రాజనర్సు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారుకి పోలియో చుక్కలు వేయిద్దాం పోలియోరహిత సమాజాన్ని స్థాపిద్దాం

**-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి**
**-కౌన్సిలర్ కొందూటి మహేశ్వరి**



**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:**
షాద్ నగర్ మున్సిపాలిటీ 20వ వార్డు వినాయక గంజ్ మార్కెట్ లో పోలియో చుక్కలు కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొందూటి మహేశ్వరి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ... అంగవైకల్యం లేని అందమైన బాల్యం చిన్నారుల హక్కు. అది అందించడం మన బాధ్యత అని అన్నారు. 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు తల్లిదండ్రులు దగ్గరలోని పోలియో కేంద్రాల వద్ద తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఇది అంగ వైఖల్యం ఎదుర్కొనే ఏకైక మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసాని శ్రీనివాస్, పినమోని గోపాల్, ఆశ వర్కర్ లావణ్య, అంగన్వాడీ టీచర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు ఆర్థిక సాయం



ప్రజా గొంతుక: దిల్సుకనగర్
చైతన్యపురి డివిజన్ లోని ఆదర్శ ఫౌండేషన్ లో ఉంటున్న అనాధ పిల్లలు స్కూల్ ఫీజు బకాయిలు ఉన్నారని తెలియడంతో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తన మిత్రులు గంగాపురం ప్రసాద్ రెడ్డి(పదివేలు ),సంతోష్ గుప్తా(పదివేలు ), నరేందర్ (పదివేలు ), సూర్య(ఐదువేలు )ల సహకారంతో 45000(నలభై ఐదు వేల రూపాయలు) హాస్టల్ ఇంచార్జ్ లు జకీయా ఫాతిమా, ప్రదీప్ లకు అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మన సంపాదనలో కొంత భాగం ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలనీ కోరడం జరిగింది. అడిగిన వెంటనే సహకరించిన మిత్రులకు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కృష్ణ, సంతోష్ యాదవ్,నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్/నల్లగొండ
నల్లగొండ జిల్లామిర్యాలగూడ నియోజకవర్గం నందిపహడ్,బృందావన గార్డెన్స్ నందు అనుముల మండలం,కుపాస్ పల్లి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి పేర్ల బాలు-శ్రీలేఖను ఆశీర్వదించినబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**పాండురంగారెడ్డితో పాటు**
తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ యంపిపి తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, షేక్ ముస్తాఫ, గౌరు శ్రీనాథ్,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,గజ్జల శివానంద రెడ్డి,ఇస్రం లింగస్వామి,అనుముల కోటేష్, పాతనబోయిన కోటేష్, మల్లికార్జునచారి,రమేష్ చారి బీరెల్లి శ్రీధర్ రెడ్డి,కొడుమూరు నారాయణ రెడ్డి,గడ్డం సజ్జన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేపిద్దాం

**-పోలియో మహమ్మారిని తరిమేద్దాం**
**- సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్**

ప్రజా గొంతుక:రంగా రెడ్డి జిల్లా బ్యూరో, ఆర్ఆర్ గౌడ్
రంగా రెడ్డి జిల్లా కేశంపేట మండల పరిధిలోగల లింగందన గ్రామ అంగన్వాడి కేంద్రంలో పల్స్ పోలియో చుక్కలు ప్రారంభించిన కొత్తపేట సింగిల్ ఉండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్.అంగవైకల్యం నుండి పిల్లలను కాపాడుకోవడానికి తల్లిదండ్రులు కచ్చితంగా పోలియో చుక్కల మందు వేయించాలని అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన పోలియో చుక్కల మందు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు కొత్తపేట సింగిల్ ఉండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్. వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు వచ్చే అనేక వ్యాధుల్లో పోలియో ఒకటి. ఇది వస్తే, పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి, కాళ్లు, చేతులూ వంకర అవుతాయి. కొన్ని కేసుల్లో మెదడుకి కూడా వ్యాపిస్తోంది. ఇలా అవయవాలకు వైకల్యం సంభవిస్తుంది. ఇది అంటువ్యాధి కాదు. దీన్ని రాకుండా చెయ్యడానికి సింపుల్ ప్రాసెస్ ఉందని అదే చుక్కల మందు అన్నారు. ఈ మందును పుట్టిన పిల్లల నుంచి 5 ఏళ్ల వయసు లోపు పిల్లలకు ఏటా ఒక రోజు ఉచితంగా వేస్తారు. అది ఈ రోజే. ఇవాళ ఆదివారం కాబట్టి.. దేశవ్యాప్తంగా పల్స్ పోలియో నిర్వహిస్తున్నారని తెలిపారు

పోలియో టీకా, చిన్నారుల్లో వచ్చే పోలియో వ్యాధి నివారణకు ఉపయోగించే టీకా. ఇది క్రియారహిత ఇంజెక్షన్ (ఐపివి)గా, నోటి టీకా (ఓపివి)గా రెండు రకాలుగా ఉపయోగించబడుతుంది. పిల్లలకి వచ్చే పోలియో వ్యాధికి పూర్తిగా టీకాలు వేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సిఫార్సు చేసింది. ఈ రెండు టీకాలు ప్రపంచంలోని చాలా ప్రాంతాలలోని పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాయి.%ళ1ఠళ2ఠ% ప్రతి సంవత్సరం సేకరించిన నివేదిక ప్రకారం ప్రకారం 1988లో 350,000 గా ఉన్న పోలియో కేసుల సంఖ్య నుండి 2018లో 33కి తగ్గింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రంగమ్మ. ఆశా వర్కర్ మంజుల. గ్రామస్తులు మాజీ వాడు మెంబర్ కానుగుల భాస్కర్. గొడుగు జ్యోతి గొడుగు నరేష్. నరేష్ గౌడ్. గ్రామస్తులు తదితరులు



పాల్గొనడం జరిగింది

# జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఐ, ఎస్ఐ





ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం
జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని,మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన,సిద్దేశ్వర స్వామి గుట్టలో జరగబోయే మహాశివరాత్రి జాతరకు భక్తులకు ఇబ్బంది కలగవద్దు అని ముందస్తుగా నర్మేట సిఐ రమణా, బచ్చన్నపేట మండల ఎస్సై సతీష్ కుమార్, సిద్దేశ్వర స్వామి టెంపుల్ పార్కింగ్ ఆలయ ప్రాంగణము అగ్నిగుండ స్థలము ఏర్పాట్లను పరిశీలించారు.సిద్దేశ్వర స్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారి చిందం వంశీ మరియు ఆలయ అర్చకులు సిబ్బంది చల్ల రాజేందర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, శ్రీకాంత్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరపత్రం ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**మార్చి 3 భువనగిరి ప్రజా గొంతుక ప్రతినిధి:**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూపొందించిన పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో..డోర్ టూ డోర్ కరపత్రాలు అవిష్కరించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్. .పార్లమెంట్ ఇంఛార్జి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్..జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్. నియోజకవర్గ అధ్యక్షుడు అవేజ్ చిస్తి. జిల్లా ప్రధాన కార్యదర్శి చేగురి బాలు సోషల్ మీడియా కార్యదర్శి నితిన్ కుమార్ సూపర్ శ్రీ కోఆర్డినేటర్ శ్రీలత ,సాయి తదితరులు ఉన్నారు..



## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన యువజన కాంగ్రెస్ నాయకులు గంగాధర్



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల
కోరుట్ల పట్టణంలో 21 వార్డ్ లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం రోజున జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రెటరీ కడకుంట్ల గంగాధర్ ప్రారంభించారు.అప్పుడే పుట్టిన పిల్లలనుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కల మందు వేయించాలని కోరుతూ జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రెటరీ కడకుంట్ల గంగాధర్ అన్నారు.ఈ కార్యక్రమం లో ఎ.ఎన్. ఏం రజిత, ఆశా వర్కర్ ఇర్ఫాన, విజయలక్ష్మి, అంగన్వాడి జులేఖ ,ఆర్.పి దివ్య, రాధ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు శక్తులను అడ్డుకునేందుకే విప్లవోద్యమం అవసరం

**పిసిసి సిపిఐ ఎంఎల్ జాతీయ కార్యదర్శి సుబసుదేవ్**

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు




సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా యూనిటీ మహాసభల జయప్రదానికై అరుణోదయ కళాకారులు విద్యార్థి యువజన సంఘాల వాలంటీర్స్ ఖమ్మం నగరంలో రెడ్ కవాతు నిర్వహించారు.ఈ రెడ్ కవాతు ను పిసిసి ఎంఎల్ కార్యదర్శి సుభాషి దేవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవోద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ యూనిటీ మహాసభలు ఉపయోగపడతాయని ఈ మహాసభల నుండి దేశంలో విప్లవద్యమాన్ని ఐక్యం చేయడం కోసం కృషిని కొనసాగిస్తామని. బిజెపి ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు శక్తులను అడ్డుకునేందుకు బలమైన విప్లవోద్యమం అవసరమని ఆయన అన్నారు మహాసభలతో ఖమ్మం గడ్డ ఆతిథ్యం ఇవ్వటం ఎంతో ఆనందమని ఆయన అన్నారు. దేశంలో పెట్టుబడిదారీ సమాజం భారతదేశంలో అభివృద్ధి చెందుతున్నపెట్టుబడిదారీ సమాజంగా మారిందని అభివృద్ధి చెందుతున్న పెట్టుబడిదారీ సమాజంతో కార్మిక వర్గాన్ని ఆర్గనైజ్ చేసి నిర్మాణాత్మక పోరాటం చేసి వర్గ పోరాటాలు నిర్మించాల్సిన కర్తవ్యాన్ని కమ్యూనిస్టులు స్వీకరించాలని ఆయన అన్నారు దేశంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా విప్లకరమైన మార్పులని కమ్యూనిస్టు పార్టీలు తీసుకోవాలని ఆయన సందర్భంగా సూచన చేశారు. ఆదివారం జరగనున్న బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు ఈ రెడ్ కవత్ సరిత క్లినిక్ ,బస్ డిపో, మయూరి సెంటర్, వైరా రోడ్ , మీదిగా గట్టయ్య సెంటర్ వరకు కొనసాగింది .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు రాయల చంద్రశేఖర్ పుల్లయ్య అశోక్ శిరోమణి అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ గడ్డం లక్ష్మయ్య అంజి ఝాన్సీ మంగతాయ్ కేఎస్ ప్రదీప్ రామకృష్ణ ఆజాద్ శోభ రాకేష్ ప్రేమ్ సింగ్ భరత్ మంద సురేష్ వెంకటేష్ యోగానందం తదితరులు పాల్గొన్నారు కళాకారులు డప్పు వాయిద్యాలతో మార్మోగించారు గిరిజన నృత్యాలు చేస్తూ కవాతుల పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

చిన్న చింతకుంట/ కొత్తకోట/ అడ్డాకుల/మూసాపేట్/ భుత్పూరు/కౌకుంట్ల/దేవరకద్ర. (ప్రజా గొంతుక)వికె

0-5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయిద్దాం-పోలియో మహమ్మారిని తరిమేద్దాం. పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, అంగవైకల్యం లేని అందమైన,నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని


నియోజకవర్గంలోని మండలాలు, మండలాల పరిధిలోని గ్రామాల్లో పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. నియోజకవర్గ పరిధిలో గల గ్రామాల్లోని గ్రామ పంచాయతీల దగ్గర ఆదివారం నుండి పల్స్ పోలియో వ్యాక్సిన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాగంగా ఆదివారం పల్స్ పోలియో కేంద్రల వద్ద 0-5 సంవత్సరాల పిల్లలకు ఏఎన్ఎం, ఆశ వర్కర్లు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కలిసి పల్స్ పోలియో చుక్కలను పిల్లలకు వేశారు.పోలియో వ్యాక్సిన్ ఐదు సంవత్సరల పిల్లలందరు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆదివారం అందుబాటులో లేని పిల్లలకు సోమ,మంగళ రెండు రోజులలో పల్స్ పోలియో వ్యాక్సిన్ ఇంటింటికి తిరిగి ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.ఈ మూడు రోజులలో ఐదు సంవత్సరలలోపు పిల్లలకు పోలియో వ్యాక్సిన్ శతక శాతం ఇవ్వాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా మచ్చ శేఖర్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




రాయికల్ లయన్స్ క్లబ్ 2024-25 సంవత్సరం గాను అధ్యక్షులుగా మచ్చ శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాయికల్ పట్టణంలో ఆదివారం జరిగిన లయన్స్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల నరేష్,కోశాధికారిగా కట్ల నర్సయ్య, ఉపాధ్యక్షులుగా కుర్మ సుదర్శన్ రెడ్డి, కనపర్తి శ్రీనివాస్ లు ఎన్నికైనట్లు జడ్ సి కాటిపెల్లి రాంరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు,లయన్స్ డిసి మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల ఆదిరెడ్డి,కోశాధికారి గంట్యాల ప్రవీణ్, ఎద్దండి దివాకర్,గంప ఆనందం, దాసరి గంగాధర్, బొమ్మకంటి నవీన్,కొయ్యేడి మహిపాల్, సుదవేణి మురళి,ఆడెపు రాంప్రసాద్,ఇందూరి గంగాధర్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో సెంటర్లను సందర్శించిన మానిటరింగ్ అధికారి డాక్టర్



ప్రజా గొంతుక గద్వాల టౌన్.............

జోగులాంబ గద్వాల జిల్లా పల్స్ పోలియో ప్రోగ్రాం 2024 సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఐజ, వడ్డేపల్లి, రాజోలి మండలాలలో పల్స్ పోలియో మానిటరింగ్ అధికారి డాక్టర్ జి. రాజు పోలియో చుక్కలు వేస్తున్న పల్స్ పోలియో సెంటర్లకు, చుక్కల మందు అవసరమైన మేరకు అందించే సమీప సెంటర్లకు వెళ్లి పరిశీలించారు. పోలియో చుక్కల మందు వేస్తున్న సెంటర్లలో చుక్కల మందు కోసం వచ్చిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. కొందరు చిన్నారులకు స్వయంగా చుక్కల మందు వేశారు. ఆయా కేంద్రాలలో చుక్కల మందు వేయించుకుంటున్న చిన్నారులకు సంబంధించిన దినసరి నివేదిక ను పరిశీలించారు. సాయంకాలం 6 గంటల వరకు పల్స్ పోలియో ప్రోగ్రాం జరిగేటట్లు చూడడం జరిగింది .97 శాతం టార్గెట్ అయినట్టు తెలపడం జరిగింది . ఈకార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్, మక్సుద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పల్స్ పోలియో ఏర్పాటు కేంద్రాల ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు , ఆశా కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారని మానిటరింగ్ అధికారి డాక్టర్ జి. రాజు తెలియజేశారు.

### నిజామాబాద్ బీజేపి ఎంపి అభ్యర్థిగా

## అరవింద్ ను ప్రకటించడం పట్లా బిజెపి నాయకుల సంబురాలు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల పట్టణ బిజెపి, బీజేవైఎం ఆధ్వర్యంలో ఇందూరు పార్లమెంట్ అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ ని ప్రకటించిన సందర్భంగా కోరుట్ల పట్టణంలోని స్థానిక కార్గిల్ చౌరస్తాలో టపాసులు కాల్చుతూ, స్వీట్ పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్, జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి సూదవేణి మహేష్, బీజేవైఎం అధ్యక్షులు కళాల సాయిచంద్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు చిరుమల్ల ధనంజయ్, గిన్నెల అశోక్, జిల్లా ఐటి సెల్ నాయకులు ఇట్యాల నవీన్, ఉపాధ్యక్షులు ఆదిపెల్లి మహేష్, ముల్క ఆంజనేయులు, కార్యదర్శులు ఓం ప్రకాష్, గడ్డం రాజశేఖర్, నారవెని అశోక్, కార్యవర్గ సభ్యులు మేకల గణేష్, నేమురి విజయ్, తునికి శ్యామ్, చాంద్ పాషా, దామ శ్రవణ, తోట దుర్గాప్రసాద్, గుగ్గిల అశోక్, బీజేవైఎం ఉపాధ్యక్షులు రాగం శెట్టి సాయి కృష్ణ, దమ్మ సంతోష్, త్రైదాల ప్రశాంత్, ఎడమల్లపల్లి సాయి, తునికి నరేష్ శంకర్ బిజెపి, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల మదర్స్ జల్సా డస్టర్ బండి అరేబియా నూర్ ఉల్ ఉలో: కార్యక్రమంలో పాల్గొన్న తీగల అనిత హరినాథ్ రెడ్డి



## మర్యాదపూర్వకంగా మంత్రి నీ కలిసిన "ఎన్నారై చింత ప్రవీణ్ కుమార్ ఐఓసీ యుఎస్ఎ మెంబర్

- చింత ప్రవీణ్ కుమార్ "ఎన్నారై ఐఓసి యూఎస్ఏ మెంబర్"

**వరంగల్, మార్చి 3ప్రతినిధి:**

ఆదివారం హైదరాబాద్ సచివాలయంలో మంత్రివర్యులు కొండా సురేఖ నీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం,బయోడేటా ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన ఐఓసీ యూఎస్ఏ మెంబర్ చింత ప్రవీణ్ కుమార్ "ఎన్నారై" అనంతరం చింత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తో వరంగల్ పార్లమెంట్ టికెట్ కోసం ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు వివరించడం జరిగిందని అన్నారు. అందుకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కొండ సురేఖ చింత ప్రవీణ్ కుమార్ ఎన్నారై టికెట్ హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీలో ఉంటానని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నుండి యువతరం ప్రజలు ఆదరించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పీటీసీ సరిత రవికుమార్ గౌడ్.



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన గంగిరెడ్డి వెంకట్ రెడ్డి- రాములమ్మ దంపతుల కుమార్తె గాయత్రి- కార్తీక్ రెడ్డి ల వివాహ మహోత్సవం ఆదివారం నల్లగొండ పట్టణంలోని జూలకంటి ఇంద్రారెడ్డి మినీ ఫంక్షన్ హాల్ నందు జరిగినది.ఈ వివాహ మహోత్సవానికి గుర్రంపోడు మండల జడ్పీటీసీ గాలి సరిత రవికుమార్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల బీసీ సంఘం అధ్యక్షుడు రావుల సైదులుగౌడ్, షేక్ సయ్యద్ మియా,పోలేపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం



ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

ప్రతిసారి రెండు చుక్కలు పోలియోపై

నిరంతరంగా విజయం నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ఆరో వార్డు బస్టాండ్ ఆవరణంలో ఒకటో అంగనవాడి సెంటర్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరో వార్డు కౌన్సిలర్ ఆదాసు నాగరాణి విక్రమ్, పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు,వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు కూడా పోలియో చుక్కలు వేయించాలని కోరినారు ఈ కార్యక్రమంలో అంగనవాడి హాయఅమ్మ ప్రియాంక ఆర్ పి ,టీ కే రేణుక, ఏ ఎన్ ఎం పి పద్మ, నాగార్జున, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు,

ప్రజా గొంతుక// ప్రతినిధి// మహేశ్వరం// మార్చ్ 03

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల్ పెద్దపులి నాగారం గ్రామ పరిధిలోని మదర్సా లో విద్యార్థుల జల్సా దస్టర్ బండి అరేబియా నూర్ ఉల్ ఉలోం కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి

ఈ సందర్భంగా చైర్పర్సన్ అనిత రెడ్డి మాట్లాడుతూ మదర్సాలో విద్యార్థుల పట్ల అమితమైన ప్రేమ ఉందని తెలియజేస్తూ భవిష్యత్తులో వారందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఏ సమస్యలు ఉన్నా సరే మదర్సా కమిటీ సభ్యులు చైర్ పర్సన్ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని అనిత రెడ్డి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ పాండు యాదవ్, స్థానిక మాజీ సర్పంచ్ లింగం, కావలి దశరథ్, సిద్దుల్ గౌడ్, అన్వర్ ఖాన్,మర్యాద రాఘవేందర్ రెడ్డి, గ్వాజ్ ఖాన్, అంజద్ ఖాన్, హజీ ఖాన్, ఫిరోజ్ ఖాన్, షాఖేర్, ఖాజా పాష, షాబుద్దీన్ ఖాన్, బాబ్జాని ఖాన్, షేక్ అజయ్, హబీబ్, మదర్సా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గుర్రంపోడు గ్రామ శాఖ అధ్యక్షుడిగా రావుల సైదులు...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...

కల్లుగీత కార్మిక సంఘం గుర్రంపొడు గ్రామ శాఖ అధ్యక్షులుగా రావుల సైదులు( పుల్లయ్య)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు అయితగోని వెంకటేశం తెలిపారు ఆదివారం మండల కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి దశరథ అధ్యక్షతన గుర్రంపోడు గ్రామ శాఖ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా రావుల సైదులు గౌడ్ (పుల్లయ్య), ఉపాధ్యక్షుడిగా వడ్డే గోని సైదులు గౌడ్ ,ప్రధాన కార్యదర్శిగా వడ్డేగోని రాంబాబు గౌడ్, సభ్యులుగా రావుల శంకరయ్య ,చామకూరి సత్తయ్య, సూర్య నరసింహా, చలమల్ల మనోహర్, రావుల యాదమ్మ, పందుల మురాంతకలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు



## చిన్నారులకు పోలియో చుక్కలు తప్పక వేయించండి



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 3 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి**

వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం అంగన్వాడి సెంటర్లో డాక్టర్ భరత్ కుమార్. డాక్టర్ జ్యోతి. డాక్టర్ ఉదయ్ కుమార్ చిన్నారులకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని అన్నారు తల్లిదండ్రులు మర్చిపోకుండా పిల్లలకు భవిష్యత్తులో ఎలాంటి అంగవైకల్యం రాకుండా ఉండేందుకు చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే పోలియో చుక్కలు వేయించడం ద్వారా వాటిని నిర్మూలించడానికి అవకాశం ఉందని పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ జై వినోద .సుస్మిత .అంగన్వాడి టీచర్. సువర్ణ .శారద. ఆశా వర్కర్లు కృష్ణవేణి .సూర్య కళ .తదితరులు పాల్గొన్నారు

## మర్యాదపూర్వకంగా మంత్రి నీ కలిసిన "ఎన్నారై చింత ప్రవీణ్ కుమార్ ఐఓసీ యుఎస్ఎ మెంబర్

**- చింత ప్రవీణ్ కుమార్ "ఎన్నారై ఐఓసి యూఎస్ఏ మెంబర్"**



**వరంగల్, మార్చి 3ప్రతినిధి:**

ఆదివారం హైదరాబాద్ సచివాలయంలో మంత్రివర్యులు కొండా సురేఖ నీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం,బయోడేటా ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన ఐఓసీ యూఎస్ఏ మెంబర్ చింత ప్రవీణ్ కుమార్ "ఎన్నారై" అనంతరం చింత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తో వరంగల్ పార్లమెంట్ టికెట్ కోసం ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు వివరించడం జరిగిందని అన్నారు. అందుకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కొండ సురేఖ చింత ప్రవీణ్ కుమార్ ఎన్నారై టికెట్ హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీలో ఉంటానని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నుండి యువతరం ప్రజలు ఆదరించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంతన్న మాట ఇచ్చిండు మాటపై నిలబడిండు..!



సంతోషం వ్యక్తం చేస్తూ జీరో కరెంటు బిల్లు చూపెడుతున్న మహిళ

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**

ఎన్నికల సమయంలో పార్టీలు గెలవడం కోసం ఎన్నో హామీలు చేస్తాయి కానీ కొన్ని హామీలను నెరవేరుస్తాయి కొన్ని నెరవేర్చడానికి కొన్ని సంవత్సరాలు సమయం తీసుకుంటాయి కానీ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలలో భాగంగా 6 గ్యారంటీ పథకాలను పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తా అని వాగ్దానం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల లోపే నాలుగు గ్యారెంటీ పథకాలను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని నిరూపించుకుందని మహిళలు అనుకుంటున్నారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామంలో చింతల లక్ష్మి గృహిణి ఇంటి కరెంట్ బిల్లు ప్రతినెల 180 నుండి 190 యూనిట్ల కరెంటు వినియోగించడం వల్ల ప్రతినెల 900 నుండి 1000 రూపాయలు కరెంట్ బిల్లు వచ్చేదని, సీఎం రేవంత్ రెడ్డి జీరో కరెంట్ బిల్లు గృహ జ్యోతి పథకం అమలు చేయడంతో తమ ఇంటికి ఈనెల 750 రూపాయలు కరెంట్ బిల్లు మాఫీ కావడంతో ఆ గృహిణి సంతోషాన్ని వ్యక్తం చేసింది. ఎన్నికలలో మాటలు చెప్పడం తప్ప అమలు కానీ ఈ రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటపై నిలబడి పథకాలు అమలు చేసి నిరూపించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపింది. జీరో కరెంట్ బిల్లుతో ఈ పథకం అమలు కావడంతో సంతోషాల సంబరాలు జరుగుతున్నాయి. అయితే కొంతమంది ప్రజలు ,మహిళలు ప్రభుత్వాన్ని కోరే విషయంలో ప్రతి నెల 30 రోజులలోపే కరెంట్ బిల్లు సమయానికి బిల్లు కొడితే ప్రతింట మాఫీ వర్తిస్తుందని ఈ విషయాన్ని అధికారులు దృష్టి సారించాలని కోరారు.

# బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు**



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగం చేసిన భట్టి విక్రమార్క

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 10 సంవత్సరాల అధికారం లో ఉండి అమలు చేయని గత బి ఆర్ ఎస్ పాలకులు మూడు నెలలు పూర్తికాని కాంగ్రెస్ ప్రభుత్వం పై గ్యారంటీలు అమలు చేయడం లేదని విమర్శలు చేయడం విడ్డూరం.బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను చూస్తుంటే జాలేస్తున్నది.

ప్రజల కోసం పని చేసే నిబద్ధత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంది.కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీల అమల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు రవాణా పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయలకు పెంచడం, మహిళలకు 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం, అర్హులైన లబ్ధిదారులకు 200 ల యూనిట్ల వరకు ఉచితంగా గృహ విద్యుత్ అందిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ చేయగలిగిన వాటికే మాట ఇస్తుంది మాట ఇస్తే అమలు చేసి తీరుతుంది.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల లోపునే రాష్ట్రంలో 25వేల ఉద్యోగాలను భర్తీ చేసాం.

10 సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక గ్రూప్ -1 నోటిఫికేషన్ వేయలేదు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే టీఎస్పీఎస్సీ ప్రక్షాళన చేసాంపరీక్షలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించబోతున్నాం.పేద బడుగు బలహీన పేద మధ్యతరగతి నిరుద్యోగ యువతీ యువకులు పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి నిష్ణాతులైన ఫ్యాకల్టీతో జ్యోతిరావు పూలే ప్రజా భవన్ నుంచి ఉచితంగా కోచింగ్ ఇప్పించనున్నాం.ఇందిరమ్మ రాజ్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో విద్యకు పెద్దపీట వేసింది.

రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేశాం.అద్దె భవనాలు అర కొర వసతుల మధ్యన ప్రస్తుతం రెసిడెన్షియల్ పాఠశాల భవనాలు కొన్ని భయంకరంగా ఉన్నాయి. ఎస్సీ ఎస్టీ బీసీ గురుకుల పాఠశాలలు ఒకే చోట నిర్మాణం చేయబోతున్నాం. కామన్ ప్లేగ్రౌండ్, ల్యాబ్స్ తదితర సౌకర్యాలు కల్పిస్తాం.

ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా విద్యను అందించడమే లక్ష్యంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నాం.

వడ్డీ లేని రుణాలను నిలిపివేసి గత ప్రభుత్వం మహిళలను మోసం చేసింది.

డ్వాక్రా మహిళా సంఘ సభ్యులకు త్వరలోనే వడ్డీ లేని రుణాలను ఇవ్వబోతున్నాం.

రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నది.

సంపద సృష్టించడం, సృష్టించిన సంపదను ప్రజలకు పంచడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం.

మధిర మండలం ఎండపల్లి గుట్టల వద్ద ఉన్న భూములను పారిశ్రామిక వాడగా మార్చబోతున్నాం.

ఎండపల్లి లో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో పరిశ్రమలు పెట్టడానికి వచ్చేటువంటి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం.

ఎండపల్లి పారిశ్రామిక వాడ అభివృద్ధిలో భాగంగా రొంపిమల్ల నుంచి ఎండపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 2.80 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశాము.

త్వరలో ఎండపల్లి పారిశ్రామిక వాడకు భూమి పూజ చేస్తాం.జాలిముడి ప్రాజెక్టు ఎడమ, కుడి కాలువల ద్వారా రెండు మండలాలకు త్రాగు సాగునీరు అందిస్తున్నాం.

పేద మధ్య తరగతి ప్రజలు వీకెండ్ సెలవుల్లో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడపడానికి జాలుముడి ప్రాజెక్టుని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం.

జాలముడి ప్రాజెక్టు వద్ద బీటీ రోడ్ నిర్మాణానికి 52 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడంతో పాటు పనులను ప్రారంభం చేయడం జరిగింది.

# పోగొట్టుకున్న బంగారాన్ని అప్పగించిన సుల్తానాబాద్ పోలీసులు

**- కొద్ది గంటల్లోనే బాధితురాలికి బంగారం ఉన్న బ్యాగ్ అందజేత**

ప్రజా గొంతుక పెద్దపెల్లి :



అజాగ్రత్తతో ఆటో లో మర్చిపోయిన బంగారం ఉన్న బ్యాగును సుల్తానాబాద్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి సీసి కెమెరాల సహాయంతో కోల్పోయిన కొద్ది గంటల్లోనే బాధితురాలికి అందించి శభాష్ రామగుండం పోలీస్ కమీషనరేట్ సుల్తానాబాద్ పోలీస్ అనిపించుకున్నారు.

**వివరాల్లోకి వెళితే....**

చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామానికి చెందిన మండల వసంత, భర్త రఘు వసంత సొంత గ్రామం మైన సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి కి సమ్మక్క సారలమ్మ జాతర ముందు వచ్చి జాతరకు వెళుతున్న సందర్భంగా తనకు ఉన్న 9 తులాల బంగారాన్ని తల్లి ఇంటి వద్ద ఉంచి జాతరకు వెళ్ళింది. తిరిగి ఆదివారం తన తల్లి వద్దకు వచ్చి బంగారం తో పాటు ఇతర సామాగ్రిని తీసుకొని సుగ్లాంపల్లి లో ఆటో ఎక్కి సుల్తానాబాద్ లో దిగి బస్సు కరీంనగర్ కు ఎక్కే క్రమంలో తన బంగారం ఉన్న బ్యాగును మర్చిపోయిన విషయాన్ని గమనించి వెంటనే సుల్తానాబాద్ పోలీసులను ఆశ్రయించింది. ఎస్సై వినీత వెంటనే స్పందించి సిఐ సుబ్బారెడ్డి కి సమాచారం అందించడంతో సీఐ తక్షణమే సమాచారాన్ని సిపి శ్రీనివాసులు ఐపిఎస్.,డిసిపి చేతన ఐపిఎస్.,ఏసిపి గజ్జి కృష్ణ కు సమాచారం అందించచి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తక్షణమే బృందాలుగా ఏర్పడి గోదావరిఖని పెద్దపల్లి, సుల్తానాబాద్, కాల్వ శ్రీరాంపూర్, కరీంనగర్ తదితర పోలీసులకు సమాచారం అందించి గాలింపు చర్యలు ముమ్మరం చేపట్టారు బాధితురాలు వసంత ఇచ్చిన సమాచారం మేరకు పెద్దపల్లి నుండి వచ్చిన గ్రీన్ కలర్ ఆటో లో తాను ప్రయాణించానని సమాచారం ఇవ్వడంతో ఆటో ప్రయాణించిన మార్గంలో ఉన్న సీసీ పుటేజీలను ఉపయోగించి ఆటో ను గుర్తించి అతని మొబైల్ నెంబర్, ఆటో వివరాలను సేకరించిన పోలీసులు కరీంనగర్ కలెక్టరేట్ సమీపాన ఆటోను పట్టుకొని ఆటోలో వెతకగా బాధితురాలు మరిచిపోయిన బంగారం ఉన్న బ్యాగ్ ఆటోలో లభ్యం అయిందని తక్షణమే కోల్పోయిన 9 తులాల బంగారం మూడు తులాల నెక్లెస్ 3 తులాల హారం రెండు తులాల చైన్ లాకెట్ రెండు ఉంగరాలు చెవి కమ్మలను గుర్తించామని,ఆటో డ్రైవర్ కు సైతం బ్యాగు ఉన్న విషయం తెలియలేదని ఏ సి పి తెలిపారు బంగారాన్ని సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో బాధితురాలకి అందించినట్లు ఎసిపి తెలిపారు బంగారాన్ని ఛేదించేందుకు చాకచక్యంగా వ్యవహరించిన పెద్దపల్లి ఎస్సై మల్లేష్ సుల్తానాబాద్ ఎస్సై వినీత పోలీస్ కానిస్టేబుల్ మునీందర్ నాయక్ అలీ, అశోక్, రాజ్ కుమార్, వేణు లను ఎసిపి అభినందించారుఈ కార్యక్రమంలో సిఐ సుబ్బారెడ్డి ఎస్సై వినీత కానిస్టేబుల్ పలువురు పాల్గొన్నారు.

# కార్పొరేట్ బిజెపి ప్రభుత్వం నుంచి దేశాన్ని కాపాడుకుందాం.

**- కనీస మద్దతు ధరల చట్టం చేయాలి.**

**-బి.వెంకట్.**

**జాతీయ ప్రధాన కార్యదర్శి.అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం**




**ప్రజా గొంతుక న్యూస్/ మార్చి3/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం)**

ఆదివారం జిల్లా కేంద్రంలో మంచికంటి భవన్ లో జరిగిన సమావేశంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి.వెంకట్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ ప్రభుత్వమని దాన్నుంచి దేశాన్ని కాపాడుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు,గత అనేక సంవత్సరాలుగా రైతులు కనీస మద్దతు ధరల చట్టం %జ%2ం, కోసం పోరాడుతున్నారని, దేశానికి అన్నం పెట్టే రైతుల పక్షాన లేకుండా బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ లకు అప్పగించే నూతన చట్టాలు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు, నేటికీ హర్యానా పంజాబ్ రైతులు డిల్లీ సరిహద్దు లో ఆందోళన చేస్తుంటే వారిపై టియర్ గ్యాస్,రబ్బర్ బుల్లెట్లతో దాడి చేయడం సిగ్గు చేటన్నారు, నూతన విద్యుత్ రెగ్యులేటరీ చట్టాన్ని రద్దు చేయాలని, కొత్త లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకం ప్రకారం ప్రతి కుటుంబానికి 200రోజుల పని,600రూపాయల వేతనం ఇవ్వాలని,ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14రకాల వస్తువులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు, మోడీ దేశ భవిష్యత్తు కు ప్రమాదం గా మారాడని విమర్శించారు, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ని ఓడించి దేశ రాజ్యాంగాన్ని, ఫెడరల్ స్ఫూర్తిని , లౌకిక తత్వాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు, దేశం లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల ను టోకున వేలం వేసి అమ్మేయడం వల్ల నిరుద్యోగం, ద్రవ్యోల్బణం తీవ్రంగా పెరిగిందని దీంతో దేశంలో రైతులు, కార్మికులు, సామాన్య, మద్యతరగతి ప్రజలు కేంద్ర మోడీ ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తున్నారని అన్నారు,ప్రజా పోరాటాలను అణచడానికి,ప్రజల దృష్టిని మళ్ళించడం కోసం హిందూ మతాన్ని అడ్డ పెట్టుకోవడం కోసం మోడీ చేసే విన్యాసాలు, నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, వినోద తదితరులు పాల్గొన్నారు.

# నిండైన జీవితానికి రెండు చుక్కలు..

పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

ఎంపీపీ సత్యమ్మ,ఎంపీటీసీ చెలిమిల్ల ఆనందం

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో డాక్టర్ వాజీహుద్దీన్, స్థానిక ఎంపీటీసీ చెలిమిల్ల ఆనందం పల్స్ పోలియో చుక్కల శిబిరంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పసి పిల్లల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కల్ని ప్రతి ఒక్కరూ మర్చిపోకుండా వేయించాలని అన్నారు.పిల్లలకు భవిష్యత్తులో ఎలాంటి అంగవైకల్యం రాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే పోలియో చుక్కలు వేయించడం ద్వారా వాటిని నిర్మూలించడానికి అవకాశం ఉందని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లల ఆరోగ్య భవిష్యత్తు కోసం రెండు నిమిషాలు కేటాయించి ఈ రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పోలియో చుక్కల పట్ల ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని వాటి వల్ల ఎలాంటి ఇతర అనారోగ్యాలు రావని అందుకే ప్రతి ఒక్కరూ విధిగా తమ పిల్లలకి పోలియో చుక్కలు వేయించడమే కాకుండా తెలిసిన వారికి కూడా చెప్పి వేయించాలని సూచించారు.పుట్టినప్పటి నుండి 5 సంవత్సరాల పిల్లలందరికి పోలియో చుక్కలు వేయాలి అన్నారు. దీని ద్వారా పోలియో రహిత సమాజాన్ని నిర్మూలించడానికి ప్రజలు ముందుకు రావాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా రజక సంఘం



కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు నాగని ఆంజనేయులు, భీమయ్య, గోపాల్, శ్రీనివాస్,ఆసుపత్రి సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# కరువు భత్యం మంజూరుకు మోక్షమెన్నడో?

రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా చొరవ చూపి ప్రకటన చేయాలి

భద్రాద్రి ల్లా టిటిఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ చౌహన్

గత ప్రభుత్వం ఉద్యోగ %ఉ% ఉపాధ్యాయులపై కక్ష సాధింపుగా వ్యవహరించి ప్రస్తుతం ఫలితం అనుభవిస్తున్నది!

భద్రాద్రి కొత్తగూడెం/ప్రజా గొంతుక న్యూస్

గత పదేండ్ల పాలనలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల గోడు వినే నాథుడే కరువయ్యాడు. గత పాలకులు జీతం సకాలంలో ఇవ్వకపోవడం, పిఆర్సి ఏరియర్స్ బకాయిలు విడుదల చేయకపోవడం, సిపిఎస్ వారి డిఎ ఏరియర్స్ విడుదల చేయకపోవడం, జిపిఎఫ్, టిఎస్ జిఎల్, సరెండర్ లీవ్, మెడి కల్ బిల్లులు లాంటివి ఎన్నో ఆర్థిక పరమైన బిల్లులను పెండింగ్ లో పెట్టి ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఆర్థికంగా దెబ్బతీసింది. కొత్త ప్రభుత్వం వచ్చాకనైనా ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమకు రావలసిన పెండింగ్ డిఎలు మంజూరు అవుతాయని, తమకు రావలసిన అన్ని రకాల బకాయిలు మొత్తం విడుదల అవుతాయని ఆశతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇప్పుడు డిఎలు మొత్తం విడుదల చేయకుంటే పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయితే బహుశా ఇప్పట్లో ప్రకటించడానికి అవకాశం లేదు, రాష్ట్రంలో వరుసగా సుమారు 8 నెలల వరకు గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జెడ్పిటిసి లాంటి ఎన్నికలు వరుసగా ఉన్నాయి కాబట్టి ఎన్నికల నోటిఫికేషన్లు అడ్డుగా ఉంటాయని ఉద్యోగులు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతు న్నారు. పెరిగిన నిత్యావసర ధరల సెగ నుంచి వేతన జీవులైన ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఆదుకోవడం ప్రభుత్వాల కనీస బాధ్యత. ధరల సెగ తట్టుకునేందుకు ఉద్యోగులకు, పెన్షనర్ల కు ఆరు మాసాలకు ఒకసారి కరువు భత్యం (డిఎ) ప్రకటిస్తారు. అవి ఎంత శాతం ఇవ్వాలనేది పారిశ్రామిక వర్కర్ల వినియోగదారుల సూచి ప్రాతిపదికగా నిర్ధారిస్తారు. అయితే మార్కెట్ వాస్తవ ధరలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించే వినియోగదారుల ధరల సూచికి సంబంధం ఎంత మేరకు ఉంటుందన్న ప్రశ్నలు కూడా ఉన్నాయి. కొన్ని సంవత్సరాలుగా ఇంచు మించు ఐదు నుంచి ఆరు శాతం వార్షిక పెరుగుదల రేటుతో ద్రవ్యోల్బణం అదుపులో ఉందని కేంద్రం ప్రకటిస్తుంటే సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఉద్యోగ వర్గాలను చుక్కలనంటుతున్న ధరలు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల మిగతా అన్ని నిత్యవసర వస్తువుల ధరలు పెరగడా నికి దారితీస్తోంది. ఈ పరిస్థితుల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లను ఆదుకునేది కరువు భత్యం మాత్రమే అంటే అతిశయోక్తి లేదు. కేంద్రం తన ఉద్యోగులకు, పెన్ష నర్లకు ఏడాదిలో రెండుసార్లు నిర్దిష్ట సమయాలలో కరువు భత్యం ప్రకటిస్తోంది. జనవరి 1న సిపిఐడబ్ల్యు ప్రాతిపదికగా డిఎ నిర్ధారించి మార్చి నెలాఖరులోగా మొదటి విడత, జూలై1 ప్రాతిపదికగా సెప్టెంబర్ నెలాఖరులోగా రెండో విడతను కేంద్రం ప్రకటిస్తు న్నది. ప్రభుత్వాలు సంక్షేమ పథకాలకు నిధులు విడుదల చేయడానికి తాము వ్యతిరేకం కాదు కాని మాకు రావలసిన బకా యిలు, డిఎలు కూడా సకాలంలో విడుదల చేస్తే బాగుంటుంద ని ఉద్యోగులు కోరుతున్నారు. కాని దానికి భిన్నంగా ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థికమైన అంశాలను పెండింగ్ లో పెట్టడం. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు తీవ్ర నిరాశను కలిగి స్తుంది. జూలై 2022, జనవరి 2023, జూలై 2023 నుంచి చెల్లించాల్సిన మూడు విడతల కరువు భత్యం మొత్తం 10.92 శాతం మంజూరు చేయాల్సి ఉండగా పెండింగ్ లో పెట్టారు. మరొక డిఎను కేంద్రప్రభుత్వం పరిధిలో పనిచేసే ఉద్యోగులకు అందించే దిశగా అడుగులు వేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మూడు డిఎలను పెట్టడం ఆందోళన కలిగిస్తున్న అంశం. కరువుభత్యం (డిఎ) ప్రకటించడం ప్రభుత్వాల దయగా కాకుండా ఉద్యోగుల



హక్కుగా ఉండాలి. నెలజీతంపై అధారపడే ఉద్యోగ వర్గాలకు సకాలంలో కరువుభత్యం చెల్లించాలి. దీనికోసం కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఆదర్శంగా తీసుకోవాలి. కేంద్రం డిఎ ప్రకటించిన నెలలోపు కరువుభత్యం మంజూరు చేసే విధంగా ఒక విధాన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలి. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు కరువుభత్వం మంజూరుకై ప్రభుత్వంపై ఎప్పటికప్పుడు ఒత్తిడి తేవాలి. కొత్త సంవత్సరం కొత్త సంవత్సరం, రాష్ట్ర అవతరణ దినోత్సవం, దసరా, దీపావళి కానుకగా సిఎం డిఎలు మంజూరు చేస్తారంటూ ఎప్పటికప్పుడు ఎదురుచూసే పద్ధతికి స్వస్తి పలకాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి మూడు పెండింగ్ డిఎలను వెంటనే ప్రకటించాలి.

# డిస్ట్రిక్ట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నూతన కార్యాలయం ప్రారంభం

-ప్రారంభించిన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్

**ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం**

**ఖమ్మం నగరం, వైరా రోడ్డులో ఖమ్మం డిస్ట్రిక్ట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ప్రముఖ చిన్న పిల్లల డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కూరపాటి మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్స్ అందరూ కలిసి ఒక యూనిట్ గా ఉండి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.అర్హులైన ల్యాబ్ టెక్నీషియన్లకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల్లో ఉంటాయన్నారు. డాక్టర్లు మరియు సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ లతో ఐక్యమత్యంగా, కలిసి మెలిసి ఉండాలి అన్నారు. లీడ్ తీసుకుని సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ లతో సమావేశాలు నిర్వహించి ట్రైనింగ్ క్యాంపులు పెట్టి వారి సలహా సూచనలు తీసుకోవాలన్నారు.ఈ అసోసియేషన్ మరింత బలోపేతంగా ముందుకు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ అందరికీ హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గుండెపోటు నరేష్ వైస్ ప్రెసిడెంట్ మద్దేల వినయ్ కుమార్ సెక్రటరీ క్రాంతికుమార్ లవ్ కుమార్ ట్రీజరర్ వంకాయల నవీన్ శ్రీనివాస్ మోహన్ రావు కిరణ్ మోహనరావు మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ అందరు పాల్గొన్నారు.**







# పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్

**ప్రజాగొంతుక,చౌడాపూర్:**

పోలియో రహిత సమాజమే లక్ష్యంగా పోలియో చుక్కల పంపిణీ జరుగుతుందని కుల్కచర్ల,చౌడాపూర్ మండలాల కమ్యూనిటీ హెల్త్ అధికారిచంద్రప్రకాష్ అన్నారు. చౌడాపూర్ మండలం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆదివారం 0-5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 0-5 సంవత్సరాల చిన్నారులకు ఎలాంటి ఆనారోగ్య సమస్యలు తలెత్తకుండా పోలియో చుక్కలు సంరక్షిస్తాయని రెండు,మూడు రోజులు గ్రామలలో ఇల్లులు తిరుగుతూ ఎవరైనా పోలియో చుక్కలు వేసుకోలేనివారికి చుక్కల మందు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంతి, సూపర్వైజర్ యాదమ్మ, హెల్త్ అసిస్టెంట్ అంజు నాయక్, అంగన్వాడిటీచర్లు,ఆశా కార్యకర్తలు,యువజన సంఘాల నాయకులు,చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



# రెండు చుక్కలు వేద్దాం పోలియోపై విజయం సాధిద్దాం



ప్రజాగొంతుక// ప్రతినిధి// మహేశ్వరం// మార్చ్ 03

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్పేట గ్రామంలో ఇది బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం పోలే చుక్కలు వేయిద్దాం పోలియో రైత సమాజాన్ని స్థాపితం ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా పోయిన చుక్కలు వేయిద్దాం

చిన్నారుల బంగారు భవిష్యత్తు లకు అడుగులు వేద్దాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు చాకలి యాదయ్య మరియు అమీర్పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏ రాజేందర్ హై స్కూల్ చైర్మన్ గోల్కొండ శ్రీనివాస్ మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్ బాలరాజ్ అమీర్పేట్ గ్రామ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ షఫీ జానీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి ఎర్ర నవీన్ కుమార్ అమీర్పేట్ ఎంపీహెచ్ఏ మంజుల కే జ్యోతి ఏ సుగుణ పి అనిత కే వరలక్ష్మి మరియు శారద అంగన్వాడీ టీచర్స్ ఈ యొక్క కార్యక్రమంలో తదితరులు పాల్గొనడం జరిగింది

# పలు కార్యక్రమాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు.



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర లోని లడక్ బజార్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు రహీం కుమార్తె ఎంగేజ్మెంట్ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పెనుగంచిప్రోలు లోని వై పి ఆర్ గార్డెన్స్ నందు జరుగుతున్న మధిర వాసి స్వరూప్ రెడ్డి కుమారుడు అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమాలలో మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంత్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, బొమ్మకంటి హరిబాబు, పులిబండ్ల చిట్టిబాబు, దర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. శశికళ



ప్రజా గొంతుక గద్వాల టౌన్........

జోగులాంబ గద్వాల జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. శశికళ గద్వాల మండల పరిధిలోని జమ్మిచేడు గ్రామం అంగన్వాడి సెంటర్ లో 0 నుంచి 5 సంవత్సరం లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలు దాదాపు 73,870 ఉన్నారని వీరందరికీ తప్పనిసరిగా వైద్య సిబ్బంది అందరూ పోలియో చుక్కలు వేయాలని తెలిపారు.ముఖ్యంగా వైద్య సిబ్బంది అందరూ హై రిస్క్ ప్రాంతాలను సందర్శించి అక్కడ ఉన్నటువంటి పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలని కోరారు.ఈనెల03 న ఆదివారం బూత్ ఆక్టివిటీ పల్స్ పోలియో కార్యక్రమంలో 71,099 (96.25 శాతం) 0 నుంచి5 సంవత్సరం లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ. డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. ఎస్ కె .సిద్ధప్ప , ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. స్రవంతి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కె. మధుసూదన్ రెడ్డి, నరేంద్రబాబు, తిరుమలేష్ రెడ్డి, వరలక్ష్మి , రవి చందర్ , కవిత ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడలి: తోట శ్రీహరి

అడ్డాకుల (ప్రజా గొంతుక)వీకే



పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, అంగవైకల్యం లేని అందమైన జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని అడ్డాకుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి అన్నారు. కందూర్ గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీహరి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కారెడ్డి నాగిరెడ్డి, రాష్ట్ర ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి రాములు, అంగన్వాడి సిబ్బంది, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి పిల్లలే - రేపటి దేశ పౌరులు

**పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయిదాం - మహామరిని తరిమేద్దాం**

**నందిగామ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్**

**పోలియో మహమ్మారి దరి చెరవదంటే వద్దంటే పోలియో రెండు చుక్కలు వేసుకోవాల్సిందే**

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**



అంగవైకల్యం నుండి పిల్లలను కాపాడుకోవడానికి తల్లిదండ్రులు కచ్చితంగా పోలియో చుక్కల మందు వేయించాలని ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ తెలిపారు. నందిగామలోని పీహె సీ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలియో చుక్కల మందు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. పిల్లలకు వచ్చే అనేక వ్యాధుల్లో పోలియో ఒకటి. ఇది వస్తే, పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి, కాళ్లు, చేతులూ వంకర అవుతాయి. కొన్ని కేసుల్లో మెదడుకి కూడా వ్యాపిస్తోంది. దీని కారణంగా అవయవాలకు వైకల్యం సంభవిస్తుంది. ఇది అంటువ్యాధి కాదు. దీన్ని రాకుండా రెండు చుక్కల మందు వేసుకుంటే ఇలాంటి మహామారినే అడ్డుకోవచ్చు అన్నారు. ఈ మందును పుట్టిన పిల్లల నుంచి 5 ఏళ్ల వయసు లోపు పిల్లలకు ఏటా ప్రభుత్వం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలను తప్పకుండా పల్స్ పోలియో రెండు చుక్కలు వేయించాలని వారు అన్నారు. పిల్లలు బాగున్నప్పుడే దేశం బాగుంటుంది. కాబట్టి విధిగా తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పిల్లలకు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పల్స్ పోలియో రెండు చుక్కల మందును తప్పకుండా వేయించాలని అన్నారు.

## దేశాయిపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్య



ప్రజా గొంతుక/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:ఆదివారం వరంగల్ దేశాయిపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు పల్స్ పోలియో వేసిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డి.ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కే .వెంకట రమణ, వర్ధన్నపేట డిప్యూటీ డిఎం అండ్ హెచ్.ఓ.డాక్టర్.ఎన్. గోపాల్ రావు, జిల్లా ఇమ్యునైజెషన్ అధికారి డాక్టర్. ఐ .ప్రకాష్ , పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ భరత్, పి హెచ్.ఎం. కోర్నేల్ ,జిల్లా మాస్ మిడియా ఆధికారి అనిల్, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ , ఫార్మసిస్ట్ అనిల్ కుమార్ , ల్యాబ్ టెక్నీషియన్ రజియా, అకౌంటెంట్ స్వర్ణలత, మెడికల్ అసిస్టెంట్ కుమారస్వామి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.





## లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా మచ్చ శేఖర్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ లయన్స్ క్లబ్ 2024-25 సంవత్సరం గాను అధ్యక్షులుగా మచ్చ శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాయికల్ పట్టణంలో ఆదివారం జరిగిన లయన్స్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల నరేష్,కోశాధికారిగా కట్ల నర్సయ్య, ఉపాధ్యక్షులుగా కుర్మ సుదర్శన్ రెడ్డి, కనపర్తి శ్రీనివాస్ లు ఎన్నికైనట్లు జడ్ సి కాటిపెల్లి రాంరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు,లయన్స్ డిసి మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల ఆదిరెడ్డి,కోశాధికారి గంట్యాల ప్రవీణ్, ఎద్దండి దివాకర్,గంప ఆనందం, దాసరి గంగాధర్, బొమ్మకంటి నవీన్,కొయ్యేడి మహిపాల్, సుదవేణి మురళీ,ఆడెపు రాంప్రసాద్,ఇందూరి గంగాధర్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నిండైన జీవితానికి రెండు చుక్కలు..



**పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి**

**ప్రజా గొంతుక// ప్రతినిధి// మహేశ్వరం// మార్చ్ 03**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల్ పెద్దపులి నాగారం గ్రామంలో అంగన్వాడి టీచర్స్ ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేయడం జరిగింది

ఈ సందర్భంగా మాట్లాడుతూ...పసి పిల్లల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కల్ని ప్రతి ఒక్కరూ మర్చిపోకుండా వేయించాలని అన్నారు.పిల్లలకు భవిష్యత్తులో ఎలాంటి అంగవైకల్యం రాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే పోలియో చుక్కలు వేయించడం ద్వారా వాటిని నిర్మూలించడానికి అవకాశం ఉందని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లల ఆరోగ్య భవిష్యత్తు కోసం రెండు నిమిషాలు కేటాయించి ఈ రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పోలియో చుక్కల పట్ల ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని వాటి వల్ల ఎలాంటి ఇతర అనారోగ్యాలు రావని అందుకే ప్రతి ఒక్కరూ విధిగా తమ పిల్లలకి పోలియో చుక్కలు వేయించడమే కాకుండా తెలిసిన వారికి కూడా చెప్పి వేయించాలని సూచించారు.పుట్టినప్పటి నుండి 5 సంవత్సరాల పిల్లలందరికి పోలియో చుక్కలు వేయాలి అన్నారు. దీని ద్వారా పోలియో రహిత సమాజాన్ని నిర్మూలించడానికి ప్రజలు ముందుకు రావాలన్నారు.

## మట్టి నుండి పరిమళించిన విద్యా కుసుమం

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పరిధిలోని చెరువు ముందలి తాండాకు చెందిన నెమ్యా నాయక్ కుమారుడు అనిల్ కుమార్ ఒకే సారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి అందరిని అశ్చర్య పరిచారు.తల్లిదండ్రులు మట్టిని నమ్ముకుంటే బిడ్డ చదువుని నమ్ముకున్నాడు. తన రెక్కల కష్టంతొ వ్యవసాయ సేద్యంలొ నిమగ్నమైన కుటుంబం, చదువువనే సేద్యంలొ విజ్ఞానాన్ని అందిపుచుకొని ప్రతిభను చాటుతూ ప్రస్తుత పోటీ పరీక్షలొను తన ప్రతిభతొ సత్తా చాటాడు. గతంలోను దేశ వ్యాప్తంగా నిర్వహించే నెట్ (నేషనల్ ఏలిజబుల్ టెస్ట్) లోను ప్రతిభ చాటాడు. ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన సంక్షేమ గురుకుల ఫలితాలొ పిజిటి (సోషల్), టిజిటి (సోషల్) లొ ఉద్యోగాలు సాధించాడు.చిన్నపటి నుండి క్రమశిక్షణ తల్లిదండ్రులు గురువుల పట్ల గౌరవభావం సమాజం పట్ల తపన కల్గిన వ్యక్తి అని పలువురు అభినందిస్తున్నారు.

## మదర్ థెరిస్సా సేవ సదనము నందు అన్న వితరణ




**ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు**

కృష్ణాజిల్లా కోదూరు వాస్తవ్యులు శ్రీ యడం శ్రీనివాస్ టీచర్ ( స్కూల్ అసిస్టెంట్) తెలుగు నందిగామ, మాధవి దంపతుల కుమార్తె యడం యామిని ప్రియ జన్మదినోత్సవము సందర్భంగా ఈరోజు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు.యడం యామిని ప్రియ మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు మరియు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము.

యడం శ్రీనివాస్ మాధవి మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం, మధిర. 8328226423.

## పుట్టిన ప్రతి బిడ్డకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి



**0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి**

**పోలియో మహమ్మారిని తరిమేద్దాం**

**ఎంపిటిసి సిలివేరు విష్ణు**

**ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ**

పుట్టిన ప్రతి బిడ్డకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని యువనాయకుడు దామేర బీమనపల్లి ఎంపిటిసి సిలివేరు విష్ణు అన్నారు. ఈసందర్భంగా ఆదివారం దామెర బీమనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మరియు అంగన్వాడీ సెంటర్లలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగవైకల్యం ను రూపుమాపి అరికట్టాలంటే పోలియో చుక్కలను వేయడం తోనే పోలియో ను తరిమేయొచ్చని అన్నారు. చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని మన దేశాన్ని పోలియో రహిత దేశంగా మార్చాలని అన్నారు.0-5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలియో చుక్కల సూపర్వైజర్ విజయమ్మ,ఎఎన్ఎం సరిత, గ్రామస్తులు సిరగోని రవి యాదవ్,మునుగాల నాగిరెడ్డి, సిలివేరు గిరి, గొడ్డటి నర్సింహా మునుగాల వెంకట్ రెడ్డి, శివ, రాంరెడ్డి,లింగయ్య,వెంకటయ్య,సురేష్, ఆశ కార్యకర్త మట్టం బాగ్యమ్మ మరియు తదితరులు పాల్గోన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం.



**పిల్లల నిండైన జీవితానికి రెండు చుక్కలు**

**కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**

**కొత్తగూడెం, మార్చి 03 :**

ప్రజా గొంతుక న్యూస్/ మార్చి3 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, (కొత్తగూడెం) పిల్లల నిండైన జీవితానికి రెండు చుక్కలు ఎంతో ముఖ్యమని, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదేండ్ల లోపు పిల్లలకు ప్రతి ఒక్క తల్లిదండ్రులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు బాధ్యతాయుతంగా పోలియో చుక్కలు వేపించాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు.

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో2024 మార్చి 3ఆదివారం ముమ్మరంగా పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ఆరో వార్డులో చిన్నారులకు కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు వచ్చే అనేక వ్యాధుల్లో పోలియో ఒకటని, ఇది వస్తే, పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి, కాళ్లు, చేతులూ వంకర అవుతాయని, కొన్ని కేసుల్లో మెదడుకి కూడా వ్యాపిస్తోందని, ఇలా అవయవాలకు వైకల్యం సంభవిస్తుందని తెలిపారు. ఇది అంటువ్యాధి కాదని. దీన్ని రాకుండా చెయ్యడానికి సింపుల్ ప్రాసెస్ ఉంది. అదే చుక్కల మందు అని పేర్కొన్నారు. ఈ మందును పుట్టిన పిల్లల నుంచి 5 ఏళ్ల వయసు లోపు పిల్లలకు ఏటా ఒక రోజు ఉచితంగా వేస్తారని, అందులో భాగంగానే ఆదివారం దేశవ్యాప్తంగా పల్స్ పోలియో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తప్పని సరిగా పోలియో చుక్కలు వేపించాలని తెలిపారు.

## పల్స్ పోలియో సిబ్బందికి ఆహారం వితరణ



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ మార్చి 3:

ఆదివారం రోజు రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమములో బాగంగా జనగామ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమము నిర్వాహకులకు మద్యాహ్న బోజనము పులిహొర ఆబాద్ క్లబ్ తరుపున 160 మందికి వితరణ చేయడము జరిగినది.జిల్లా కేంద్రం జనగామ పట్టణం లోని అన్ని కేంద్రాలవద్ద ఉన్న వారికి అందించడము జరిగినది.ఈ 160 మందికి కావలిసిన పులిహొర ప్యాకెట్లను ఆబాద్ క్లబ్ సభ్యుడు అక్షయ హొటల్ యజమాని సౌజన్యంతో ఏర్పాటు చేసినట్లు క్లబ్ అద్యక్షుడు శ్రీభాష్యం రఘు తేలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొని సేవ చేసిన మధు,ప్రవీణ్ ,సురేష్,సతీశ్,ఆరోగ్య శాఖ అధికారి రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలతో వైకల్యం రాకుండా కాపాడుకోవచ్చు



-జనగామ మండల పి.ఎ.సి.ఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

రెండు పోలియో చుక్కలతో వైకల్యం నుండి పిల్లలను కాపాడుకోవచ్చని జనగామ మండల పి.ఎ.సి.ఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు.పోలియో ఆదివారం సందర్భంగా మండలంలోని పెంబర్తి గ్రామంలో పోలియో ఆదివారం కార్యక్రమం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు నిండు జీవితంలో రెండు పోలియో చుక్కలతో వైకల్యం రాకుండా కాపాడుకోవచ్చు అని ప్రతి ఒక్కరూ 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియోరహిత భారత్ గా నిర్మించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడానికి ప్రతీ గ్రామంలో,వాడల్లో,బస్ స్టాండ్, రైల్వే స్టేషన్,జన సమూహ ప్రాంతాల్లో ప్రభుత్వం పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని కావున ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన భారత దేశాన్ని పోలియో రహిత దేశంగా నిర్మించేందుకు భాగస్వామ్యులు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అంబాల రవి,ఏఎన్ఎం ఎన్.కవిత,ఆశ వర్కర్లు జి.కవిత,ఇ.జ్యోతి,అంగన్వాడీ టీచర్ సి.హెచ్ అనిత పాల్గొన్నారు.గ్రామంలోని స్థానిక బస్టాండ్ వద్ద పోలియో ఆదివారం కార్యక్రమంలో బి.యాక లక్ష్మి,ఏ.రాణి,ఏ.కవిత పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షీ కలిసిన నీలం మధు ముదిరాజ్.



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మార్చ్ 3

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షీ ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆదివారం హైదరాబాద్లోని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా రానున్న మెదక్ పార్లమెంటు ఎలక్షన్లో పార్టీ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు. నీలం మధు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కంకణ బద్ధుడినై పని చేస్తూ మెదక్ పార్లమెంటు లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని స్పష్టం చేశారు

# పోలియో రహిత జిల్లాగా జనగామను తీర్చిదిద్దుటకు కృషి

-జిల్లాలో 100 శాతం పల్స్ పోలియోకు చర్యలు

-293 పల్స్ పోలియో సెంటర్స్ (16) మొబైల్ టీమ్స్ ,1172 మంది వైద్య సిబ్బందితో పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ రిజ్వాన్ భాష షేక్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ జిల్లాను పోలియో రహిత జిల్లాగా మార్చుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.ఆదివారం నాడు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో తన కుమారుడు అర్హాన్ ఫాజ్ కు ఆయన సతీమణి డాక్టర్ అఫ్రీన్ తో కలిసి మొదటిసారిగా పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాను పోలియో రహిత జిల్లాగా మార్చుటకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పక్కా ప్రణాళికతో వైద్య సిబ్బందికి తగు సూచనలు జారీ చేసి చర్యలు తీసుకున్నామని అన్నారు.జిల్లాలో (293) పల్స్ పోలియో కేంద్రాలు,(16) మొబైల్ టీమ్స్,(76) హై రిస్క్ ప్రాంతాలు (29) రూట్లలో (1172) మంది వైద్య సిబ్బందితో పల్స్ పోలియో చుక్కలు వేయుటకు పక్క ప్రణాళిక రూపొందించామన్నారు.ఈ రోజు పల్స్ పోలియో చుక్కలు వేయించుకొని వారినీ గుర్తించి ఇంటింటికి తిరిగి చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో పోస్టింగ్ వచ్చాక మొదటిసారి తన కుమారుడికి పోలియో చుక్కలు వేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.అప్పుడే పుట్టిన పాప నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ విధిగా బాధ్యతయుతంగా ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేయించాలని అన్నారు.జిల్లాలో ఈరోజు నుండి మూడు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ సుగుణాకర్ రాజు, రవీందర్ గౌడ్, సుధీర్ కుమార్, సంధ్య, జనార్ధన్, స్థానిక ఎంపీటీసీలు నరసింహులు, రాజు తదితరులు ఉన్నారు.

పట్టణం లో పల్స్ పోలియో కార్యక్రమం.....

ఆదివారం జనగామ పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున తో కలిసి



అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఏఎన్ఎం ఆశ వర్కర్లను వారు సన్మానించారు.

జనగామ టౌన్ 2 వ వార్డు లో........

జనగామ జిల్లా కేంద్రంలో రెండవ వార్డు మెషన్ కంపౌండ్ లో పోలియో చుక్కల కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అనిత వాంకుడోత్, ఎ.ఎన్.ఎం మంగా,లల్లి,అజీర బేగం మరియు ఆశా వర్కర్ మనోహర స్థానిక కాలనీవాసులు కంతి విజయ చారి,రవి,సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ

ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండలం మందిపాల్ గ్రామంలో వడ్డే గణేష్ నివాసంలో ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడి పూజ కమ్మరి భూపాల్ గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ...జ్యోతిస్వరూపుడైన మహేశుడు ఈ పవిత్ర భారతావనిలో పన్నెండుచోట్ల జ్యోతిర్లింగ స్వరూపంలో వెలసి భక్తులను కరుణిస్తున్నాడనీ అన్నారు.ఈ పూజా కార్యక్రమాలకు సుదూర ప్రాంతాల శివస్వాములు హాజరై జ్యోతిర్లంగ దర్శనం చేసుకొని మొక్కులు సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో శివ స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు పరీక్షల పట్ల ఎటువంటి భయాందోళనలు చెందవద్దు

పదవ తరగతి పరీక్షల స్టేట్ స్పెషల్ ఆఫీసర్ శంకర్రావు



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు రాబోయే 10వ తరగతి పరీక్షల పట్ల ఎటువంటి భయాందోళన చెందకుండా శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని పదవ తరగతి పరీక్షల స్పెషల్ ఆఫీసర్, ట్రైకార్ జిఎం శంకర్రావు అన్నారు. ఆదివారం దుమ్ముగూడెం మండలంలోని కె. రేగుబల్లి-1 ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, పాఠశాలలోని విద్యార్థుల హాజరు శాతాన్ని, జిసిసి కి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా 10 విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని సంబంధిత సబ్జెక్టు టీచర్లను, హెచ్ఎం ను ఆదేశించారు. ప్రతిరోజు పౌష్టికరమైన ఆహారంతో పాటు ఉపాధ్యాయులు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నందున, క్రమం తప్పకుండా ప్రతిరోజు క్లాసులకు అటెండ్ అయి సబ్జెక్టులపరంగా ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని, సంబంధిత సబ్జెక్టు టీచర్లు విద్యార్థినిల యొక్క మానసిక స్థితి గతిని గమనించి ప్రతిరోజు వారికి ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో ఆ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ టి డి ఓ నరసింహారావు, హెచ్ఎం నాగమణి, వార్డెన్ జానకి మరియు పాఠశాల సబ్జెక్ట్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం నిర్మించాలి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో ఆదివారం రోజున 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కల కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్ శ్రీనివాస్ మరియు ఆశా వర్కర్లు,అంగనివాడి టీచర్లు ,ఆర్టీఐ రక్షక్ టీం సభ్యులు జిన్నమోని బుగ్గ రాములు, రోశనగరి అంజయ్య, ఉడుగువెంకటేశం,బత్తుల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## దేవలమ్మ నాగవరం లో పల్స్ పోలియో కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం డి నాగవరం గ్రామంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం గ్రామ ఎంపిటిసి సురుగు రాజమ్మ, పోలియో కార్యక్రమం ప్రారంభించారు.హెల్త్ అసిస్టెంట్ అర్ శైలజ గ్రామములో పల్స్ పోలియో వ్యాక్సిన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.పల్స్ పోలియో కేంద్రాల వద్ద ఐదు సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలను వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం, అంగనివాడి టీచర్స్ కోయిగూర జంగమ్మ,విజయ లక్ష్మి,ఆశా వర్కర్లు వడ్డేపల్లి యశోద,ఆరోగ్య సిబ్బంది కలిసి ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్.



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మార్చ్ 3

పటాన్చెరువు డివిజన్ పరిధిలోని జి హెచ్ ఎం సి కార్యాలయంలో ఈరోజు ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి , కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు ఎమ్మెల్యే , కార్పొరేటర్ పోలియో చుక్కలు వేయడం జరిగింది.అనంతరం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీ రోడ్ నెంబర్ 3 లో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఐదు సంవత్సరాల లోపు తమ బిడ్డలకి తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, డివిజన్ అధ్యక్షులు అఫ్జల్ , పలువురు నాయకులు పాల్గొన్నారు

## రైమత్ రియాజ్ హార్డ్వేర్ షాప్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి








- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి ఘన స్వాగతం నాయకులు కార్యకర్తలు

ప్రజా గొంతుక// ప్రతినిధి// మహేశ్వరం// మార్చ్ 03

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో మాజీ మంత్రి ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రరెడ్డి రైమత్ రియాజ్ హార్డ్వేర్ షాప్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సబితా ఇంద్రారెడ్డి మరియు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఈ యొక్క కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం గ్రామ శాఖ అధ్యక్షులు శివకుమార్ గౌడ్, అన్వర్ ఖాన్, మర్యాద రాఘవేందర్ రెడ్డి, గౌస్ కాన్, అంజాత్ ఖాన్, హాజీ ఖాన్, ఫిరోజ్ ఖాన్, షాకీర్, ఖాజా పాషా, షాబుద్దీన్ ఖాన్, నసీర్ ఖాన్, బాబ్జి ఖాన్, షేక్ అజయ్ హబీబ్, మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఏజెన్సీ చట్టాల అమలు కొరకు ఉద్యమించాలిఆదివాసీ సంక్షేమ పరిషత్



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

ఏజెన్సీ చట్టాల అమలు కొరకు ప్రతి ఒక్క ఆదివాసి ఉద్యమించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు సోందే మల్లు దొర, రేసు ఆదినారాయణమూర్తి అన్నారు. ఆదివారం దుమ్ముగూడెం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కొరస రామచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మల్లు దొర, రేసు ఆదినారాయణమూర్తి సంయుక్తంగా మాట్లాడుతూ ఆదివాసి చట్టాలను అమలుపరచడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆదివాసీల సమస్యలపై పోలీస్, రెవెన్యూ వ్యవస్థలు స్పందించడం మానేసి, ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఆదివాసీల సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలమవుతున్నారని ఆరోపించారు. ఇటువంటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఆదివాసీలు చట్టాల అమలు ప్రతి ఒక్క ఆదివాసి ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు రేసు గణేష్, తామ వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పోలియోకేంద్రాన్ని సందర్శించిన బొంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

ఈ రోజు బొంపల్లి గ్రామాలో పోలీయే కేంద్రాన్ని సందర్శించిన బొంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 సం లోపు పిల్లలు ప్రతి ఒక్క చిన్నారి కి పోలియో చుక్కలు వేయాలని,గ్రామంలో ఉన్నట్టు వంటి పిల్లలకు ఇంటి ఇంటి కి తిరిగి మన గ్రామాములో ఉన్న 195 మంది చిన్నారులకు 100%కంప్లీట్ చేయాలని సిబ్బందికి కు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోయిని చంద్రశేఖర్, గుడిసె రాము,బషీర్,బాల్రాజు,భాస్కర్,ప్రభాకర్,నర్సింలు,శ్రీను, పి హెచ్ ఎం రాజమని, ఏఎన్ఎం అంజమ్మ,ఆశా వర్కర్ పద్మమ్మ పాలుగోన్నారు...

## ప్రమాదంలో గాయపడిన పడిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందచేసిన టీఆర్ఆర్ ఫౌండేషన్

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మార్చ్ 3



బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైస్సార్ కాలనీలో రాంజీ అనే వ్యక్తి కుటుంబంతొ సహా బతుకుదెరువు కోసం బీహార్ రాష్ట్రం నుండి వచ్చి జీవిస్తున్నారు. రాంజీ మిస్సెస్ హ్యాండీ క్యాప్డ్ పర్సన్. రాంజీ కష్టపడితే కానీ వాళ్ళ పూటగడవదు. అయితే శుక్రవారం రాత్రి బైక్ ప్రమాదానికి గురైయ్యాడు. ప్రమాదంలో గాయలకు చికిత్స కోసం ఆసుపత్రిలో 80000 రూపాయలు కావాలి. వాళ్ళ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది ఉందని తెలుసుకున్న టీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే వైద్య ఖర్చులకు ఇంకా డబ్బులు అవసరం వుంది కాబట్టి ప్రతియొక్కరు సహకరించి తమకు తోచినంత సహాయం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి, కమిటీ సభ్యులు రాజు తదితరులు ఉన్నారు

## జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మార్చ్ 3



జిన్నారం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ రవీందర్ గౌడ్ జిన్నారం ఎంపీటీసీ లావణ్య నరేష్ వైద్య సిబ్బందితో కలిసి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది.ఎంపీపీ మాట్లాడుతూ పుట్టిన పసి పిల్లల నుండి ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవాలని చిన్న పిల్లలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యంగా ఉండడానికి పల్స్ పోలియో చుక్కలు ఉపయోగపడతాయని అన్నారు. జిన్నారం మండల కేంద్రంలో ఉన్న వివిధ గ్రామాలలో అంగన్వాడి సెంటర్లలో గ్రామ పంచాయతీలలో పల్స్ పోలియో చుక్కలు చేయడం జరుగుతుందని మండల కేంద్రంలో ఉన్న చిన్నారులకు వారి తల్లిదండ్రులతో కలిసి వచ్చి పోలియో చుక్కలు వేయించుకోవాలని తెలిపారు.అలాగే జిన్నారం గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర జిన్నారం ఎంపీటీసీ లావణ్య నరేష్ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యురాలు కోమలి. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్. మండల కాంగ్రెస్ నాయకులు పల్నాటి భాస్కర్. బాల్ రాజ్. శివతేజ. నరేష్ చారి రొయ్యపల్లి రవి. ఎరవలి ప్రవీణ్. బాల్ రెడ్డి. కోరబోయిన పోశయ్య. ఎరవలి బాలు. కోరబోయిన దుర్గయ్య సాయిలు అశోక్ స్వామి భాస్కర్ సాయి రెడ్డి శివ వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణ: మనందరి బాధ్యత

నేడు ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం.

పటాన్చెరువు ఎం డీ ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మార్చ్ 3



ప్రపంచంలోని వివిధ దేశాలలో ఎన్నో అరుదైన పక్షి, జంతు జాతులు అంతరించిపోతున్నాయి. ఇప్పటికే చాలా జీవులు కనుమరుగైపోగా.మిగతా వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. బయోడైవర్సిటీ, హెరిటేజ్ సైట్ గా గుర్తింపు పొందిన అమీన్పూర్ పెద్ద చెరువు మన జిల్లాలో ఉండడం చాలా సంతోషించాల్సిన విషయం. ముఖ్యంగా మన పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని జిన్నారం, గుమ్మడిదల మండలాలను అనుకొని నర్సాపూర్ వరకు 15వేల ఎకరాల్లో అటవీ ప్రాంతం విస్తరించింది. ఇందులో బొంతపల్లి అర్బన్ ఫారెస్ట్ 4,343 ఎకరాల్లో వుంది. ఈ అటవీ ప్రాంతాన్ని సంరక్షించుకోవడం మనందరి బాధ్యత. దీని ద్వారా వన్య ప్రాణులను మనం కాపాడుకోవచ్చు. వాటి అవాసాలను పరిరక్షిస్తే, అవి మనుగడ సాగించగలుగుతాయి.ఉమ్మడి మెదక్ జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ తెలిపిన లెక్కల ప్రకారం సుమారు 10 నుంచి 15 ఎలుగుబంట్లు, 10 చిరుతపులులు, అడవి కుక్కలు, 20వేల నెమళ్లు, సుమారు 1,500 జింకలు ఈ అటవీ ప్రాంతంలో వున్నాయి. అలాగే ఇప్పటి వరకు ఒక సంస్థ అంచనా ప్రకారం తెలంగాణాలో సుమారు 444 రకాల పక్షి జాతులు ఉన్నాయి. వాటిల్లో దేశాలు దాటుతూ ప్రయాణించే అత్యంత అరుదైన పక్షులు అమీన్పూర్, ఇక్రిసాట్ చెరువులకు ఏటా వలస వస్తుంటాయి. ఫ్లెమింగో, ఎగ్రేట్స్, హెరాన్స్, కార్మొరంట్స్, కింగ్ ఫిషర్స్, రివర్ టర్న్స్ లాంటి 170 రకాల పక్షి జాతులను మనం ఇక్కడ చూడొచ్చు.సంగారెడ్డి జిల్లా ప్రధానంగా పటాన్ చెరు నియోజకవర్గం రియల్ ఎస్టేట్, ఫార్మా రంగాల్లో తనదైన ముద్ర వేస్తూ గణనీయ ప్రగతిని సాధించింది. పట్టణీకరణ శరవేగంగా సాగుతోంది. ఈ సమయంలో మనం అడవులను కాపాడుకుంటూ. వన్య ప్రాణులను సంరక్షించడం అత్యంత ముఖ్యం. భవిష్యత్తు తరాలకు మనమిచ్చే గొప్ప సంపద%ూ% అందమైన ప్రకృతి మాత్రమే.జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, పరిశ్రమల యజమానులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ విషయంలో ఒక్కతాటి మీదకు రావాల్సిన అవసరం వుంది. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ.. వన్య ప్రాణులను కాపాడుకునేలా ప్రభుత్వ పరంగానూ పాలసీలు వచ్చేలా చొరవ చూపాలి. లేకుంటే రానున్న రోజుల్లో పక్షులు, జంతువులని కేవలం జూలలో మాత్రమే చూడాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. అటవీ ప్రాంతాలను, నీటి వనరులను సంరక్షించి%ూ% వన్య ప్రాణులను కాపాడుకునేలా పకడ్బందీప్రణాళికరూపొందించాలని ఎం డి ఆర్ ఫౌండేషన్ ద్వారా కోరుతున్నాము.

## హార్డ్ వేర్ షాప్ ప్రారంభోత్సవం

మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో రైమత్ రియాజ్ ఆసిఫ్ హార్డ్ వేర్ షాప్ ను ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డిసబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతు యువత సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ దిశగా అడుగులు వేస్తున్నారని తద్వారా స్వయం ఉపాధి తో పాటు నలుగురికి ఉపాధి కల్పించడం జరుగుతుంది అన్నారు

కార్యక్రమం లో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ , పెద్దపులి నాగారం మాజీ సర్పంచ్ బండారు లావణ్య లింగం ముదిరాజ్ ,పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్ , గ్రామ శాఖ అధ్యక్షులు శివకుమార్ గౌడ్, రైమత్ ఖాన్, రియాజ్ ఖాన్, అయాజ్ ఖాన్, ఆసిఫ్ ఖాన్, ఇబ్రహీం ఖాన్, బిస్మిల్లా ఖాన్, షాహాబ్ ఖాన్, షాబుద్దీన్ ఖాన్, నసీర్ ఖాన్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సబితమ్మ అభిమానులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం మనందరి బాధ్యత

-పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన

-డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గుండాల మురళీధర్

పెద్ద వంగర మార్చి 3(ప్రజా గొంతుక )పెద్దవంగర



మండల కేంద్రంలో పల్స్ పోలియో సెంటర్లను డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ గుండాల మురళీధర్ విజిట్ చేసి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.100% పల్స్ పోలియో విజయవంతం చేయాలని చెప్పడం జరిగింది ఆతరువాత వారు మాట్లాడుతూ పోలియో రహిత సమాజం మనందరి బాధ్యత అన్నారు,మండలంలో మూడు రోజులపాటు పోలియో చుక్కల కార్యక్రమం ఉంటుందని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని ఈ నెల మూడో తేదీ నుండి 5వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నమని తెలియజేశారు మండల కేంద్రాల్లో గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బస్తి దవాఖాన లో అంగన్వాడి కేంద్రాల్లో గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఐదేళ్ల లోపు చిన్నారులకు తల్లిదండ్రులు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని అధికారులకు సూచించారు పల్స్ పోయే చుక్కలు వేసే విషయంలో నిర్లక్ష్యం వద్దని వైద్య సిబ్బందికి సూచించారు పోలియో చుక్కల విషయంలో ఏ ఒక్క ఇంటిని విస్మరించకూడదని పేర్కొన్నారు వైద్య సిబ్బంది తమకు అప్పగించిన గ్రామాలు వార్డులోని ఇళ్లలో తిరుగుతూ చిన్నారులందరికీ పోలియో చుక్కలువేయాలన్నారు.మండల కేంద్రం లో కేంద్రం మొత్తంలో 12 బూతులు బూత్ కి నలుగురు హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది మరియు సూపర్వైజర్స్ అండ్ ఎమ్మెల్యే హెచ్ పిలు అలాగే బెనిఫిషర్స్ వచ్చేసి 1583 మంది జీరో టు ఫైవ్ ఇయర్స్ లోపు పిల్లలు ఉన్నారు.అని అన్నారు ఈ కార్యక్రమం లో ఎల్ ఎచ్ పి లు,ఎ ఎన్ ఎం లు ఆశవర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా జీవితం లోకి రండి ప్రశాంతంగా జీవించండి

ములకలపల్లి మండల ఎస్సై రాజమౌళి




ప్రజా గొంతుక మార్చి 3 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి ఘటన వెంకటేష్

ములకలపల్లి మండల ఎస్సై రాజమౌళి మావోయిస్టు జీవితాన్ని విడి ప్రజా జీవితంలోకి వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా జీవించాలని మావోయిస్టు సానుభూతిపరులకు తెలియజేశారు.ఎస్ఐ రాజమౌళి మాట్లాడుతూ కాలం చెల్లిన సిద్ధాంతాలతో మావోయిస్టు పార్టీ తెలంగాణలో తమ మొనగాడును కోల్పోయిందని మావోయిస్టు పార్టీలో ప్రస్తుతం పని చేసే నాయకులు దళ సభ్యులకు వారి కుటుంబ సభ్యులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు అని అన్నారు.ఇప్పటికైనా మావోయిస్టులు తమ కుటుంబ సభ్యులకు కోసం పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలసి ప్రశాంత జీవనాన్ని గడపాలని విజ్ఞప్తి చేశారు.లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం నుంచి అందే అన్ని రకాల ప్రతిఫలాలు అందజేసి పునరావాసం కల్పించే విధంగా పోలీస్ శాఖ కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు.

ప్రజా గొంతుక

సోమవారం 4 మార్చి 2024

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ముజాహిద్ పూర్ గ్రామ ఆర్టీసీ బస్ ఆఫీసర్ జిల్లెల్ల చంద్రయ్య కిసరగుట్ట గురుకుల పాఠశాలలో 1998–99 మధ్య పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ప్రభుత్వ ప్రవేటు రంగంలో స్థిరపడినవారు. 25 ఏళ్ళ తర్వాత శనివారం పాఠశాల ఆవరణలో ఒకేచోట కలుసుకోనీ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. చిన్నప్పటి నుండి కలిసి మెలసి ఆడుతూ.. పడుతూ మళ్ళీ 25 ఏళ్ల తర్వాత ఒకరికొకరు కలుసుకుని వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి నుండి విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులను చేసినా గురువులను ఆప్యాయతతో, అనురాగంతో పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా వారు సన్మానించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కీలక పాత్ర పోషించిన కొంతమంది విద్యార్థులు వాట్సప్ వేదికగా గత నెల రోజుల నుండి అహర్నిశలు కృషి చేసి ఒక్కతాటిగా చిన్ననాటి మిత్రులందరూ ఒకేచోట కలుసుకొని ఒకరినొకరు పరిచయం చేసుకునేల చేసిన వారిని అభినందించి ఈ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. అప్పట్లో విద్యాబుద్ధులు నేర్పి బోధన చేసిన ఉపాధ్యాయులను ఆత్మీయ సమ్మేళనానికి గౌరవంగా ఆహ్వానించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారు ఆత్మీయ సమ్మేళనం కొరకు ఒక రోజు ముందుగానే వారి స్వగ్రామాలకు చేరుకున్నామని వారు తెలిపారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకునీ మధుర జ్ఞాపకాలను తలచుకొంటూ తమ స్నేహితులతో ఆత్మీయ అలింగనంతో ఒకింత ఉద్వేగానికి లోనయ్యి సంతోషంగా గడిపారు. వారు చదువుకునే రోజుల్లో కొన్ని మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారు సందడి చేశారు. చదువు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకుంన్నారు. ముఖ్యంగా పాఠశాలకు క్లాస్ రూమ్ టీచర్లకు టేబుల్స్,కుర్చీలు 20 సెట్లు, అదేవిధంగా విద్యార్థులకు 600 ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది. పూర్వ విద్యార్థులలో ఒకరైన జిల్లెల్ల చంద్రయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయని, తను చదువుకునే రోజులు.. చేసే అల్లరి.. స్నేహితుల కోసం చేసే ఫైటింగులు.. వారితో కలిసి



ఆడిన ఆటలు.. చిన్నచిన్న గ్యాంగులు అవన్నీ ఒక మధురమైన క్షణాలని, మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 30 ఏళ్ల తర్వాత కలుసుకునీ ఆనందంగా గడపామని భరత్ గుర్తు చేశారు. అదేవిధంగా తమలాంటి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి తీర్చిదిద్దిన గురువులను ఘనంగా సన్మానించడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. పూర్వపు విద్యార్థులు అందరు మాట్లాడుతూ...చిన్ననాటి స్నేహితులు అందరం 30 ఏళ్ళ తర్వాత ఒకేచోట కలుసుకోవడం, ఉపాధ్యాయులను సన్మానం చేయడం గర్వాంగా ఉందని వారు కొనియాడారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పలువురు స్నేహితులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ఉపాధ్యాయులు,నాగేశ్వరరావు, మురళీధర్,నరసింహ చారి, నారాయణరావు,భీష్మ చారి,శివరాం రెడ్డి,సుబ్బారావు,సుమతి, విద్యార్థులు రాఘవేందర్ కర్ణాకర్ రెడ్డి,శ్రీధర్ గౌడ్,ఈశ్వర్,జి వీరేశలింగం, మహేందర్,రమేష్ ఉన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా బోనాలు....



మనోహరాబాద్ 03మార్చ్(ప్రజా గొంతుక)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో పోచమ్మ,మహంకాలమ్మ,ముత్యాలమ్మ లకు బోనాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ కన్వీనర్,స్థానిక మాజీ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో ఆదివారం బోనాలు ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంఎల్ఏ లు మైనంపల్లి హన్మంత రావు,తూంకుంట నర్సారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు అమ్మవార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో డప్పు చప్పుళ్లు,కోలాట నృత్యాలు,భక్తి పారవశ్యంతో పోచమ్మ,మహంకాలమ్మ,ముత్యాలమ్మ ఆలయాలకు చేరుకొని అమ్మవార్లకు బోనాలు, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల ఫ్యాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి,నాయకులు వెంకట్ రెడ్డి,భగవాన్ రెడ్డి,కృష్ణ గౌడ్,భిక్షపతి,జావేద్ పాష,శ్రీహరి,ధర్మేందర్,లాయాఖ్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

లక్ష్మీ నగరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయినాధుని ఆలయంలో ఆలయ ఐదవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి బాబా వారికి ఉదయం 6 గంటలకు కాగడ హారతి అనంతరం విశేష పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా మధ్యాహ్న హారతి అనంతరం ఆలయ వ్యవస్థాపకులు గుడ్ల త్రివేణి, భక్తులు వీరేందర్ రెడ్డి, నాగలక్ష్మి స్వప్న సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ఘనంగా ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని చెరువు ముందలి తండాలో శివానంద గురుస్వామి ఆధ్వర్యంలో చెరువు ముందలి తండా శివ స్వాముల ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజాలో భాగంగా మొదటిగా గణపతి పూజ సుబ్రహ్మణ్య పూజ నవగ్రహాల పూజ అదేవిధంగా శివునికి మహా రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలను 12 జ్యోతిర్లింగాల పడిపూజ నిర్వహించారు. తదుపరి శివ స్వాములకు శివ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివానంద గురుస్వామి, కుమార్ గురు స్వామి, శంకర్ గురు స్వామి, వినోద్ గురుస్వామి,సత్యం గురుస్వామి,నరసింహారెడ్డి,చెరువు ముందలి తండా శివ స్వాముల బృందం, అదేవిధంగా మణికంఠ భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కుల్కచర్ల, దోమ, గండేడ్, మండల శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మనురు చెక్ పోస్ట్ వద్ద శివ స్వాములకు అన్నదానం



-మరువలేని సేవలు అందిస్తున్న ప్రశాంత్ రెడ్డి

పాపన్నపెట్ ప్రజా గొంతుక న్యూస్

శ్రీశైలం శివుని దేవాలయానికి కాలినడకన శివ స్వాములు కు సివిల్ స్వాములకు మనూరు చెక్ పోస్ట్ వద్ద అన్నదాన కార్యక్రమం అల్పాహారం దృఢ సంకల్పంతో చేపట్టిన మల్లంపేట ఎల్లకుర్తి శివ స్వాములకు ఎల్లప్పుడూ నేనున్నా అంటూ ముందుకు నడిపించే ఒక మంచి నాయకుడు. పాపన్నపేట మండలంలో చిన్న వయసులోనే ఇలాంటి అన్నదాన కార్యక్రమాలకు తోడుంటు ఒక తక్కువ సమయంలోనే రాజకీయ అనుభవాలను తెలుసుకున్న వ్యక్తి అంతేకాకుండా అన్నా అంటే నేనున్నా పదానికి కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్ రెడ్డి ఇతని అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదంటారు మనురు చెక్పోస్ట్ వద్ద అన్నదాన కార్యక్రమంలో సేవలందిస్తున్నటువంటి స్వాములు ప్రశాంత్ రెడ్డి మిత్ర బృందా%శీ% పాల్గొన్నారు

## నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో

# కార్యక్రమాన్ని ప్రారంభించిన :ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి మార్చ్ 3(ప్రజా గొంతుక )

పాలకుర్తి మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి మీరు వేయించే రెండు పోలియో చుక్కలు,మీ పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి వెలుగు దివ్వెలు అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డిఅన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 0–5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వెపించాలని,వారి నిండు ప్రాణాలకు రక్షణ కల్పించాలని పిల్లల తల్లిదండ్రులకు తెలిపారు,పోలియో చుక్కల కార్యక్రమం 100% నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బ్లాక్ అధ్యక్షులు,మండల అధ్యక్ష కార్యదర్శులు,పార్టీ ముఖ్యనాయకులు,యూత్ నాయకులు,వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 12న చేవెళ్లలో కార్యకర్తల సదస్సు విజయవంతం చేద్దాం



– ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ

ప్రజా గొంతుక// ప్రతినిధి/ మహేశ్వరం// మార్చ్ 3

రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఈనెల 12వ తేదీన జరగబోయే చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాల కార్యకర్తల ముఖ్య సదస్కో అతిథిగా మందకృష్ణ మాదిగ రాక...

ఎమ్మార్పీఎస్ సదస్సు విజయవంతనికై మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేడు చేవెళ్ల మండల కేంద్రంలో రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎమ్మెస్ఎఫ్, ముఖ్య నాయకుల సమావేశం చేవెళ్ల పార్లమెంట్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలంతా 12 నా పెద్ద ఎత్తున తరలి రండి సదస్సును విజయవంతం చేయండి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర తెలంగాణ

# ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయించాలి...

## – ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పిల్లలకు పోలియో సోకకుండా వుండే విధంగా వారి నిండు జీవితానికి రక్షణగా తప్పకుండా రెండు పోలియో చుక్కలు వేయించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.

ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాతా,శిశు సంరక్షణ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి పిల్లలకు పోలియో చుక్కలు వేసారు అనంతరం

**ఎమ్మెల్యే మాట్లాడుతూ,**

పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం మనందరి భాధ్యత అని , భారతదేశం పోలియో రహిత దేశంగా ప్రకటించినప్పటికి మనం జాగ్రత్తగా ఉండాలని, మన పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు.

మార్చి 3న పోలియో ఆదివారంగా పరిగణించి జిల్లా వ్యాప్తంగా 381 పోలియో చుక్కలు వేయుటకు కేంద్రాలను ఏర్పాటు చేశామని, 4040 పోలియో వాయిల్స్ ను అన్ని కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగిందని, బస్ స్టేషన్, రైల్వే ప్రాంగణాలలో సైతం 24 పోలియో ట్రాన్సిట్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, జిల్లాలో వలస కార్మికులు, ఇటుక బట్టీలు, నిర్మాణ కార్మికుల కోసం 149 ప్రాంతాలను గుర్తించి అక్కడికి 24 మొబైల్ బృందాల ద్వారా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, వీటిని ప్రజలు వినియోగించుకుంటూ 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే తెలిపారు.

0–5 సంవత్సరాల లోపు పిల్లల నిండు జివితానికి రెండు పోలియో చుక్కలు తప్పకుండా వేసేలా చూడాలని , పిల్లల భవిష్యత్తు విషయం గనుక ఎలాంటి అశ్రద్ధ లేకుండా పనిచేయాలని అధికారులను ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు 90 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలకు పోలియో చుక్కలు పోలియో కేంద్రాల ద్వారా ఆదివారం అందిస్తామని , అనారోగ్య, ఇతర కారణాల వల్ల పోలియో చుక్కలు వేయించుకోని పిల్లల కోసం వైద్య బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటికి తిరిగి మార్చి 4 ,5 తేదీలలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి వార్డుకు వెళ్లి తనిఖీలు చేపట్టి పేషెంట్ లను కలిసి వారీ ఆరోగ్య పరిస్థితులను, హాస్పిటల్ సదుపాయాలను అడిగి తెలుసుకొని, ఆసుపత్రి పరిశుభ్రంగా ఉంచుతూ, పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్,









సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, సంభందిత వైద్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ఎమ్మెల్యే విజన్న నాయకత్వం...



– మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం కొలనూరు రైల్వేగేట్ దగ్గర కాంగ్రెస్ నాయకులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ,, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఆరు పథకాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకు గ్యాస్ కనెక్షన్, జీరో గృహజ్యోతి పథకం,ఆరోగ్యశ్రీ పథకం, తెలంగాణ రైతంగం కోసం బడ్జెట్ లో 19.746 కోట్లు కేటాయించారు, ఈనెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభిచడం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామణారావు కృషితో పథకాలు అందరికి అందుతాయని కోరుకుంటున్నాము అభివృద్ధి లో విజన్న నాయకత్వం లో ముందుకు దూసుకు పోతున్నది ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్పి రాజయ్య గాజుల శివశంకర్,గోపాలకృష్ణ సామా మోహనకుమార్,కర్రే లక్సమారెడ్డి, కొలిపాక శ్రీనివాస్, వేల్పుల క్రిష్టస్వామి తదితరులు

## తెలంగాణ ముఖ్యమంత్రి మర్యాద పూర్వకంగా కలిసిన డా.తెల్లం

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి



హైదరాబాద్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన భద్రాచలం బి ఆర్ ఎస్ శాసన సభ్యులు డా.తెల్లం వెంకట్రావు స్థానిక సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

## ప్రీమియం లీగ్ సీజన్ 1 లో టిఎల్ఎస్ టీం మొదటి బహుమతి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

ఉమ్మడి గ్రామ పంచాయతీ ఎల్లంబావి,కోయలగుడెం ప్రీమియం లీగ్ సీజన్ 1 లోబాగంగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో టిఎల్ఎస్ టీం మొదటి బహుమతి ,రెండో బహుమతిగా శివం డవలపర్స్ విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో బాగంగా మొదటి బహుమతి 55000 రూపాయలు గంజి కృష్ణ ,రెండో బహుమతి 30116 రూపాయలు కంది రవికాంత్,షీల్డ్ బహుమతి దాత మాచర్ల సంతోష్ కుమార్,ప్రదానం చేశారు.ఇట్టి కార్యక్రమంలో వైకేపిఎల్ సీజన్ 1 ఆర్గనైజింగ్ గుర్రం భాస్కర్ రెడ్డి,కంకల గణేశ్,పన్నాల మధు,కొయ్యడి రమేశ్,ఎంపిటిసి జిల్లా ఈశ్వరమ్మ వెంకటేశం,మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ,మాజీ ఎంపిటిసి కంది భూపాల్ రెడ్డి,బడుగుఅశోక్ ,బిక్షపతి,బడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్సు పోలీసులు...



ప్రజా గొంతుక పెద్దపెల్లి :

ఆదివారం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధి చుట్టప్రక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి పెద్దపల్లి పట్టణం తెనుగు వాడ లోని ఒక ఇంట్లో పిడియస్ బియ్యన్ని నిల్వ ఉంచారనే నమ్మదగిన సమాచారం మేరకు రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాసులు .ఐపీఎస్., (ఐజీ) ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సిబ్బంది మహేందర్, చంద్రశేఖర్, సునీల్ లు కలిసి తనిఖీ నిర్వహించగా 37 బ్యాగ్ లలో నింపి ఉన్న అట్టి పిడియస్ రైస్ నూనె వెంకటేష్, తెనుగు వాడ, పెద్దపల్లి కి చెందినవి గా గుర్తించి సుమారు 18 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ స్వాధీన పరుచుకోవడం జరిగింది. తదుపరి విచారణ నిమిత్తం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ వారికీ అప్పగించడం జరిగింది.

## నిరంతరం కొనసాగుతున్న మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న అన్నదానం





ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం - అన్నదానం -120 వ వారం కార్యక్రమంలో భాగంగా, కీర్తిశేషులు నీలి అప్పారావు-నాగరత్నం ల జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యుల నీలి కృష్ణవేణి-ములకా అప్పారావు తదితరులు వితరణతో చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 250 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది.ఈ విధమైన అన్నదానాలతో తమతమ శుభకార్యాలను పేదలతో పంచుకుంటే ఎంతో పుణ్యం లభిస్తుందని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు నీలి విజయ్, నీలి నందు. నీలి ప్రసాద్ మరియు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన మజీద్ ను ప్రారంభించి ప్రార్ధన లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పాలకుర్తి మార్చ్ 3(ప్రజా గొంతుక )

పాలకుర్తి మండలం కోతులబాద్ గ్రామంలో నూతన మజీద్ ని ప్రారంభించి ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డిమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం కుటుంబాలకు పెద్దపీట వేస్తుందని,రాబోయే రంజాన్ వేడుకలకు కోతులబాద్ గ్రామంలో ప్రత్యేకంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తానని అన్నారు.అల్లాహ్ ఆశీశులతో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని,రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు రూపొందిస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్యనాయకులు,ముస్లిం మత పెద్దలు,గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి.



చౌటుప్పల్ మండలం మల్కాపూర్ గ్రామం ఉదయం హెల్త్ సబ్ సెంటర్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామములోనీ ఐదు సంవత్సరాల పిల్లల వరకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంనిర్వహించినారు.ఈ కార్యక్రమంలో మల్కాపూర్ ఎంపిటిసి చిట్టెంపల్లి శ్రీనివాస రావు స్పెషల్ ఆఫీసర్ నాగరాజు,ఫస్ట్ ఏఎన్ఎం దేవిక ,ఆశా వర్కర్లు పాల్గొనడం జరిగింది.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



బోనకల్ మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామములోనీ అప్పుడే పుట్టిన పిల్లలనుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది. .ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్

పంచాయతీ కార్యదర్శి దామాల కిరణ్, ఆశా వర్కర్ లీలకుమారి. ఏఎన్ఎం అంగన్వాడి వర్కర్ బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న ఏఎన్ఎం పి. సువర్ణ



ప్రజా గొంతుక గద్వాల టౌన్....................

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల దయానంద విద్యా మందిర్ వేదనగర్ లో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో సెంటర్ లో చిన్నారులకు ఏఎన్ఎం పి. సువర్ణ పోలియో చుక్కలను వేశారు. 0 నుంచి 5 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్నారు. ఈనెల 4 వ తేది, 5 వ తేదీలలో వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు ఇంటింటికి తిరిగి పల్స్ పోలియో చుక్కలు వేస్తారని ఆమె తెలిపారు.0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవాలని రెండు చుక్కలే పిల్లల జీవితాలు ఆరోగ్యవంతులని చేస్తుందని చెప్పారు. తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరూ వేయించుకొని ఆరోగ్యవంతులు కావాలని ఏఎన్ఎం పి. సువర్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్, ఇద్దరు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఆరుట్ల లోక్మంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా దుస్తుల పంపిణీ



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

తెలంగాణ ఉద్యమకారుడు,ప్రజాసేవకుడు,అందరి ఆపదలు తన ఆపదగా భావించి సేవ చేసే మన జనగామ ముద్దుబిడ్డ రెడ్డి సంఘం రాష్ట్ర నాయకుడు ఆరుట్ల లోక్మంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ జనగామ ఆధ్వర్యంలో గుడిసె వాసులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ అధ్యక్షులు జోగు భాస్కర్,ఇటికల శంకర్,అశోక్ యాదవ్,జోగు ఉదయ్,నరేంద్ర పవన్,సాయి,మను,ఉదయ్,తాళ్ల శివ,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

శ్రీశైల క్షేత్రంలో శివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 1న ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలు ఆదివారం నాడు తో మూడవ రోజుకు చేరాయి. శ్రీశైల దేవాలయాలు బ్రహ్మోత్సవాల సందర్భంగా అందంగా ముస్తాబు చేశారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో శ్రీ స్వామి అమ్మవార్ల చిత్రాలు, వినాయకుడి తదితర చిత్రాలను ఏర్పాటు చేశారు.ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం చండీశ్వర పూజ, మండపారాధన, కలశార్చన, పంచావరణార్చనలు, రుద్ర హోమం, చండీ హోమం, సాయంకాలార్చనలు, రుద్ర పారాయణ లు, సాయంకాల హోమాలు, సాయంత్రం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవాలయం ఇంద్రకీలాద్రి విజయవాడ వారి తరఫున శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాల సమర్పణ, అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల కు హంస వాహన సేవను ప్రారంభించారు. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి హంస వాహన సేవ కన్నుల పండుగ గా సాగింది.వందలాది భక్తజనులు ఈ వాహన సేవను భక్తిశ్రద్ధలతో తిలకించారు.

## అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కమిటీ క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా అఖిల భారత యాదవ సంఘం జిల్లా కమిటీ ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలం అధ్యక్షులుమార్కసంతోష్ కుమార్ యాదవ్, మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి చెరుకురి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం నాయకులు రాజకీయాలలో రాణించాలని కోరారు .ప్రభుత్వం యాదవ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పథకాలు యాదవ కులస్తులందరికీ అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నక్కసిద్దులు యాదవ్. పెద్దటి శ్రీనివాస్ యాదవ్ శైలద్రి నరేష్ యాదవ్ ప్రవీణ్ యాదవ్, చెరుకూరి శ్రీనివాస్ యాదవ్ ,మార్క బిక్షపతి యాదవ్ మార్కసిద్దయ్య యాదవ్ పెద్దది యాదగిరి యాదవ్ పెద్దటి ప్రవీణ్ యాదవ మార్కశ్రీనివాస్ యాదవ్ మార్క కనకయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు



ప్రజా గొంతుక గద్వాల్.........

జోగులాంబ గద్వాల జిల్లాలో స్థానిక సంస్థల శాసన మండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోమవారం నాడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ఒక పకటనలో తెలియజేశారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి అసౌకర్యానికి గురికాకుండా ప్రజావాణి కార్యక్రమానికి రావద్దని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.



పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ ఎండి మసూద్



పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిటిసి వేణు గౌడ్

# నిండు జీవితానికి రెండు చుక్కలు...!



పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీలు పుష్ప ,రాధా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు



పోలియో చుక్కలు కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి



పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్



పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

